

ముందుంది.. మహా సంక్షోభం.. ఆర్థిక మాంద్యంలోకి కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




వారానికి ఒకరోజు నో వెహికల్ ఫ్రైడేగా పాటించాలని సూచన


ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 78 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 15-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/-

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?



★ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన

★ఫీడ్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కైందంటూ తీవ్ర విమర్శలు

★ధరలు తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్

★లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ - మిగతా 2 లో

## ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల



❖9,990 మంది పరీక్షలు రాయగా 9,320 ఉత్తీర్ణులైనట్లు లోకేశ్ వెల్లడి

❖ఉత్తీర్ణత శాతం 93.29 శాతంగా నమోదు

❖అధికారిక వెబ్ సైట్‌లో అందుబాటులో ర్యాంకు కార్డులు

❖వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు

ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాలు - మిగతా 2 లో

# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం

ఆదాయ వృద్ధికి సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం

▶▶పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం

▶▶2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యం

▶▶ఖనిజాలకు విలువ జోడించి ఆదాయం పెంచుకోవాలని సూచన

▶▶పన్ను చెల్లింపుదారులను వేధించకుండా టెక్నాలజీతో వసూళ్లు చేయాలని ఆదేశం

▶▶ఎర్రచందనం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించేలా ప్రణాళిక



2లో

పన్ను ఎగవేతలను అరికట్టి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న లీకేజీలను సమూలంగా మూసివేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఒక ఆయుధంగా వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, రవాణా వంటి కీలక శాఖల్లో ఏఐ ఆధారిత టూల్స్ వాడటం ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించి, నిబంధనల ఉల్లంఘనలను నివారించాలని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత

## 'మనమిద్దరం కలిసుంటే ఈ ప్రపంచమే ప్రత్యేకం'

జిన్‌పింగ్‌తో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు !



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన బీజింగ్ శిఖరాగ్ర సదస్సు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో భాగంగా చైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘనమైన విందులో ట్రంప్ మాట్లాడుతూ అమెరికా - చైనా సంబంధాలను ఆకాశానికెత్తారు. "మనమిద్దరం కలిసి ఉంటే ప్రపంచం చాలా ప్రత్యేకం" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యాన్ని చాటిచెప్పాయి. చైనా అధ్యక్షుడితో కలిసి ప్రపంచ సమస్యలపై పనిచేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ విందులో ట్రంప్ తన మనవరాలు అరబెల్లా కుష్నర్ చైనీస్ భాషలో పాట పాడుతున్న వీడియోను ప్రదర్శించారు. దీనిని చూసి జిన్‌పింగ్ తో పాటు అక్కడి అతిథులు ఎంతో ఆనందించారు. ఇరు దేశాల స్నేహం సరికొత్త పుంతలు తొక్కాలని - మిగతా 2 లో

# అన్ని మతాలు ఒక్కటే

▶▶కడప దర్గాకు వెళ్లా: సీఎం విజయ్ పాత ఇంటర్వ్యూ వైరల్

▶▶తమిళనాడు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నటుడు విజయ్

▶▶తన వ్యక్తిగత జ్యోతిషుడిని ఓఎస్డీగా నియమించడంతో తొలి వివాదం

▶▶విమర్శల నేపథ్యంలో వైరల్ అవుతున్న విజయ్ పాత ఇంటర్వ్యూ

▶▶అన్ని ప్రార్థనా స్థలాల్లో ఒకే దివ్యమైన అనుభూతి కలుగుతుందన్న విజయ్

▶▶కడపలోని అమీన్‌పీర్ దర్గాను కూడా సందర్శించినట్లు గతంలో వెల్లడి



2లో

తమిళనాడు ముఖ్యమంత్రిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, బాధ్యతలు చేపట్టిన తొలిరోజే వివాదంలో చిక్కుకున్నారు. మే 10న సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన, తన వ్యక్తిగత జ్యోతిషుడు రిక్కీ రాధన్ పండిట్ వేత్రివేల్‌ను ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా ఒక కీలక పరిపాలనా పదవిలో నియమించడం తీవ్ర దుమారం రేపింది. శాస్త్రీయ దృక్పథంతో నడవాల్సిన ప్రభుత్వంలో జ్యోతిషుడికి ఉన్నత పదవి ఇవ్వడంపై విపక్షాలు, హేతువాదుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ ఈ విమర్శలను పక్కనపెట్టి

## లాయర్ దుస్తుల్లో హైకోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ




★ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేసు

★తనపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కోవడానికి స్వయంగా రంగంలోకి దిగిన మమత

★ద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా మమత పోరాడుతారన్న టీఎంసీ

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు కోల్‌కతా హైకోర్టులో విచారణకు హాజరయ్యారు. న్యాయవాది గౌను ధరించి ఆమె కోర్టుకు వచ్చారు. బెంగాల్ - మిగతా 2 లో

## మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి



★స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత

★స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

★సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని - మిగతా 2 లో

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

▶▶పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు

▶▶పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి

▶▶పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య



2లో

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ

## ఫార్ములా ఈ-కార్ రేసు

కేటీఆర్ కు నోటీసులు

❖కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు

❖జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం

❖ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్



ఫార్ములా ఈ-కార్ రేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ - మిగతా 2 లో

## ఫతా-4 మిస్సైల్ ను ప్రయోగించిన పాక్

➤మన దేశ రాజధానిని టార్గెట్ చేసే మిస్సైల్ ను పరీక్షించిన పాక్

➤తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ శత్రువుల రాడార్లను కన్నుగప్పే సామర్థ్యం

➤అత్యంత కచ్చితత్వంతో టార్గెట్లను ఛేదించగలదంటున్న పాక్ ఆర్మీ



పాకిస్థాన్ సైన్యం తన బలాన్ని ప్రదర్శిస్తూ భారత్‌లోని ప్రధాన నగరాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం ఉన్న 'ఫతా-4' క్రూయిజ్ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లుగా పాకిస్థాన్ మీడియా నుంచి వార్తలు వస్తున్నాయి. భారత రక్షణ రంగంలోని బ్రహ్మోస్ క్షిపణికి పోటీగా దీనిని పాకిస్థాన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్ అభివృద్ధి చేసింది. ఈ క్షిపణి యొక్క ప్రధాన విశిష్టత ఏమిటంటే, - మిగతా 2 లో

# ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి - విడుదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా వీటిని విడుదల చేశారు. 9,990 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 9,320 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఉత్తీర్ణత శాతం 93.29 శాతంగా ఉంది. ర్యాంకు కార్డులు అధికారిక వెబ్ సైట్ https://cets.apsche.ap.gov.in/PGECET/PGECET/PGECET_HomePage.aspx లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టిక్కెట్ నెంబర్‌లను ఎంటర్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్ నుంచి ఫలితాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఏపీ పీజీఈసెట్-2026లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు.

# మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి - కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారుసదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు

మొదటిపేజీ తరువాయి - కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావులకు సమన్లు జారీ అయ్యాయి. జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు అందులో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన


మొదటిపేజీ తరువాయి - జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

# ఫతా-4 మిస్సైల్ ను ప్రయోగించిన పాక్

మొదటిపేజీ తరువాయి - ఇది భూమికి సమాంతరంగా అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ శత్రువుల రాడార్ వ్యవస్థల కళ్లుగప్పి లక్ష్యాన్ని చేరుకోగలదు. అత్యాధునిక ఏవియానిక్స్ మరియు నావిగేషన్ వ్యవస్థలతో రూపొందించబడిన ఈ క్రూయిజ్ మిస్సైల్, సుదూర ప్రాంతాల్లోని లక్ష్యాలను సైతం అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. సాంకేతిక సామర్థ్యం పరంగా చూస్తే, ఫతా-4 క్షిపణి సుమారు 750 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉండి, 330 కిలోగ్రాముల బరువున్న వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. ఈ క్షిపణి పరిధి భారత్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఎందుకంటే పాకిస్థాన్‌లోని సరిహద్దు ప్రాంతాలైన లాహోర్ లేదా సియాల్ కోట్ నుండి దీనిని ప్రయోగిస్తే, భారత రాజధాని ఢిల్లీ మరియు ఎన్‌సీఆర్ ప్రాంతం నేరుగా దీని లక్ష్య పరిధిలోకి వస్తాయి. వీటితో పాటు పంజాబ్, జమ్మూ కశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లోని లక్నో, ఆగ్రా వంటి ప్రధాన నగరాలకు కూడా ఈ క్షిపణి ముప్పు పొంచి ఉంది. భారత్ ఇప్పటికే తన వద్ద ఉన్న ఎస్-400 (ఏ-400) వంటి అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో ఇటువంటి క్షిపణులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పాక్ చేస్తున్న ఈ ప్రయోగాలు సరిహద్దుల్లో ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉంది.

# పొదుపు సూత్రాల వెనుక వైఫల్యాలు

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో భవిష్యత్తులో భారత్ పెను ప్రభావాలకు లోనవుతున్నదని, ప్రజలంతా పొదుపు సూత్రాలు పాటించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. దేశభక్తి ప్రదర్శిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని ఉపదేశాలు ఇవ్వడంతో యావత్ దేశం ఉలిక్కిపడింది. జీఎస్టీ తగ్గించాం.. వస్తువులు కొనండి, దీపావళి, విజయదశమి పండుగ సంబరాల్లో మునగండని, నిన్నమొన్నటివరకు దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని ప్రగల్భాలు పలికిన ప్రధాని హఠాత్తుగా యూటర్న్ తీసుకున్నారు. 'బంగారం కొనొద్దు, విదేశీ ప్రయాణాలు చేయొద్దు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ఆదా చేయండి, రైతులు ఎరువులను, ప్రజలు వంట నూనెలను తక్కువగా వాడాలంటూ ' అంటూ పొదుపు సూత్రాలు వల్లించారు. ప్రధాని మోదీ స్వభావాన్ని పన్నెండేండ్లు గా గమనిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతున్నది. విజయం ఆయన ఖాతాలో, వైఫల్యాలను ఇతరుల ఖాతాలో జమ చేయడం ఆయన థియరీ. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమై సుమారు రెండున్నర నెలలు గడుస్తు న్నా, యుద్ధంతో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకకు మోదీ సరైన చర్యలు తీసుకోలేదు. దాదాపు 80% శాతం చమురు, గ్యాస్ వంటివి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటాం. ఇందులో అత్యధికంగా హొర్ముజ్ జలసంధి ద్వారా మనకు చేరుతాయి. అయినా ప్రధాని దృష్టి సారించలేదు. పశ్చిమాసియా సంక్షోభం, రాబోయే కాలం లో భారత్ ఎదుర్కొనే గ్యాస్, చమురు, ఎరువులు, వంట నూనెల కొరత, ముఖ్యంగా విదేశీమారక నిల్వలు తగ్గుదల వంటి పలు సమస్యల పరిష్కారం కోసం అని చెప్తూ ప్రజలకు ప్రధాని పొదుపు సూత్రాలు బోధించారు. ఇటువంటి సమస్యలు వస్తాయని ఆయనకు ముందే తెలుసు. కానీ డబుల్ ఇంజిన్ సర్కార్‌లు ఏర్పాటు చేయడానికి, ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, విభజన రాజకీయాలు చేసి, వారు అనుకున్న రాష్ట్రాల్లో అధికారం కోసం వాస్తవాలు దాచిపెట్టారు. దేశ ఆర్థిక పరిస్థితిపై నిజాలు దాచటం ఎంతవరకు సమంజసం? ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలను మోసం చేయటమే! ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తకుండా దేశభక్తి, మత క్రతువుల పేరుతో తప్పించుకోవటం బీజేపీ నేతలకు అలవాటే. ప్రజలు, ముఖ్యంగా జెన్‌జీ యువత ఈ విషయం గ్రహించాలి. పెద్దవాళ్లు యువతకు అర్థమయ్యేలా చెప్పాలి. 2016లో అర్ధరాత్రి ఆగమేఘాలపై ప్రధాని మోదీ పెద్దనోట్లను రద్దు నిర్ణయం ప్రకటించారు. అప్పుడు ప్రారంభమైన దేశ ఆర్థిక వ్యవస్థ పతనం, కోవిడ్ కాలంలో మరింత క్షీణించింది. ఇటీవలి కాలంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ట్రంప్ ప్రతీకార సుంకాలు, వలస వ్యతిరేక విధానాలు, తాజాగా అమెరికా-ఇరాన్ యుద్ధంతో మన దేశం అన్నిరంగాల్లో వెనుకబాట పట్టడంతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి దాపురించింది. నిన్నమొన్నటి వరకు దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నదని, జీడీపీ, బిలియనీర్ల సంఖ్య పెరుగుతున్నదని గొప్పలు చెప్పుకొని జబ్బలు చరుచుకున్న కేంద్ర పాలకులు యూటర్న్ తీసుకున్నారు. ఆర్థిక రంగ వైఫల్యంపై ఆరోపణల నుంచి బయటపడేందుకు ప్రధాని పొదుపు సూత్రాలు వల్లించారు.ఎన్నికలు అయిపోయాయి కనుక అతి త్వరలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే అవకాశం ఉన్నది. ఇక నిత్యావసర వస్తువులు, ఎరువుల ధరలు పెరిగి, దేశ ప్రజానీకం యావత్తు బతకడానికి ముప్పుతిప్పలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదేనా మోదీ పన్నెండేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చే అచ్చేదిన్? ఏమి కొనాలి, ఏమి తినాలి అనే స్థాయికి దేశం దిగజారింది. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఉపాధి లేమితో లక్షలాది కుటుంబాలు కునారిల్లుతున్నాయి. పుండుమీద కారం చల్లినట్టు మోదీ పొదుపు సూత్రాలు ప్రజల్లో మరిన్ని భయాలు సృష్టిస్తున్నాయి. అరవై ఏండ్లపాటు కాంగ్రెస్ పాలనలో దేశం ఏమీ అభివృద్ధి చెందలేదని చెప్పి, 2014లో కేంద్రంలో గద్దెనెక్కిన మోదీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ పన్నెండేండ్ల పాలనలో ఏమి సాధించిందో ఇకనైనా తెలుపాలి. 2014లో రూపాయి మారకం విలువ 58 రూపాయలుగా ఉంటే.. నేడు 95.80కు పతనమైంది. మోదీ అధికారం చేపట్టే నాటికి విదేశీ రుణం 446 బిలియన్ డాలర్లు ఉంటే.. నేడు 755 బిలియన్ డాలర్లకు చేరుకున్నది.




నాడు ప్రతీ భారతీయుడిపై రూ.48,296 అప్పు ఉంటే.. ఇప్పుడు రూ.1,48,000 ఉన్నది. దేశంలో ఏదైనా సంక్షోభం వస్తే చేతులెత్తేయడం, నీట్‌గా దేశభక్తి ముసుగు తొడిగి మోదీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఐదేండ్ల క్రితం కొవిడ్ కాలంలో, నేడు పశ్చిమాసియా సంక్షోభంలో ఇదే ధోరణిని మోదీ ప్రదర్శిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి, స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, వికసిత్ భారత్ వంటి నినాదాలతో దేశం పరుగులు పెడుతున్నదని లేని గొప్పలు చెప్పుకోవటం పరిపాటిగా మారింది. సమస్యలు, సంక్షోభాలు ఏర్పడితే చాకచక్యంగా వ్యవహరించి తప్పించుకుంటున్నారు. మోదీ పాలనలో కార్పొరేట్ దిగ్గజాలు భారీ సంపదను పోగేసుకుంటున్నాయి. కానీ దేశంలో సుమారు 80 శాతం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఏమీ మెరుగుపడలేదని పలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని పాలకులకు ధ్యాస లేదు. అందువల్లనే మన దేశాభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ గాలిబుడగలా తయారైంది. ఇకనైనా ప్రజలు, యువ త పాలకుల విధానాలను, అసలు రంగును గ్రహించాలి. తమ జీవితాలకు, తలసరి ఆదాయం జీవన ప్రమాణాలు మెరుగుకు కృషి చేసే వారికి అధికారం ఇవఇవ్వడానికి తమ వంతు పాత్ర పోషించాలి. కుల, మత, వర్గ, ప్రాంతీయ భాషా తదితర అంశాల ఆధారంగా ఓట్లు దండుకునే పార్టీలను, నేతలను దూరంగా ఉంచడం మంచిది. జెన్‌జీ యువత తమ ఆకాంక్షలు నెరవేర్చే వారికే అధికారం ఇవ్వాలి. కట్టబెట్టడం ద్వారానే వికసిత్ భారత్ సాధ్యం. పౌర సమాజమా..నేటి పాలకుల విధానాలు వాస్తవరూపంలో విశ్లేషణ చేయాలి. మహనీయుడు లెనిన్ ఇలా చెప్పాడు 'పాలకుల విధానాలు, మాటల్లోని అంతరార్థం ప్రజలు గ్రహించలేనంత కాలం మళ్లీ మళ్లీ మోసపోతానే ఉంటారు'. సుమారు శతాబ్దం క్రితం ఆయన చెప్పిన మాటలు నేటికీ వాస్తవమే కదా!

# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం

మొదటిపేజీ తరువాయి - జీఎస్టీ రిటర్న్ స్క్రూటినీ వంటి విధానాలతో పారదర్శకత పెంచాలని, అయితే పన్ను చెల్లింపుదారులను ఎలాంటి వేధింపులకు గురిచేయకుండా టెక్నాలజీ సాయంతో వసూళ్లు జరపాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,27,506 కోట్ల భారీ ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,10,643 కోట్లుగా నమోదైందని, ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని అధికారులు సీఎంకు వివరించారు. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. పొరుగు రాష్ట్రాల ఆదాయ పద్ధతులను విశ్లేషించి, మన రాష్ట్రంలోనూ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు.

**విలువ జోడింపుతో ఖనిజాలకు కొత్త కళ**

రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఖనిజాలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) చేయడం ద్వారా గనుల శాఖ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనాన్ని అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేలా చూడాలని, దాని నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రాష్ట్రానికి భారీ ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అలాగే, రేర్ ఎర్త్ మినరల్స్ ద్వారా కూడా గనుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పెట్టుబడులకు అనుగుణంగా ఆదాయం పెరగాలి**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్న పెట్టుబడులకు అనుగుణంగా పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు వాస్తవరూపం దాల్చుతున్న కొద్దీ జీవీఏ, ఆదాయాలు పెరగాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని గ్రోత్ రేట్ లక్ష్యాలను నిర్దేశించుకుంటే, రాష్ట్రవ్యాప్త లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయని, 22ఏ వంటి భూ వివాదాలు పరిష్కారమైతే ఆదాయం మరింత పెరుగుతుందని అంచనా వేశారు. వాహనాల రిజిస్ట్రేషన్లను 24 గంటల్లో పూర్తి చేయాలని, ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని రవాణా శాఖకు సూచించారు. పురపాలక, పంచాయతీరాజ్ శాఖల్లో పన్నుల వసూళ్లను క్రమబద్ధీకరించాలని, జీఐఎస్, డ్రోన్ సర్వేల ద్వారా అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు కీలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?

మొదటిపేజీ తరువాయి - కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జగన్ హెచ్చరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆక్వా రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని జగన్ విమర్శించారు. "మీ పరిపాలనలో దోపిడీకి ఏ రంగమూ మినహాయింపు కాదు. చివరకు ఆక్వా ఫీడ్ ధరల విషయంలో కంపెనీలతో కుమ్మక్కై ఆక్వా రైతులను కూడా దోచుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. ఫీడ్ కంపెనీల యాజమాన్యాలు టీడీపీ సానుభూతిపరులని, కమీషన్ల కోసం వారితో చంద్రబాబు లాలూచీ పడ్డారని, అందుకే వారు అడ్డగోలుగా ధరలు పెంచుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులను సిండికేట్ల నుంచి, దళారుల బారి నుంచి కాపాడేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఏపీఎస్ఏడీఏ)ని ఏర్పాటు చేశామని జగన్ గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా సీడ్, ఫీడ్ నాణ్యత, ధరలను నియంత్రించడంతో పాటు, ఆక్వా ఉత్పత్తులకు ప్రభుత్వమే ధర నిర్ణయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనికితోడు, ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును కేవలం రూ.1.50కే అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. అయితే, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్దేశపూర్వకంగానే ఏపీఎస్ఏడీఏను నిర్వీర్యం చేసి, తమ ప్రభుత్వ చర్యలన్నింటినీ నీరుగార్చిందని విమర్శించారు. ఏపీఎస్ఏడీఏ అనుమతి లేకుండా కంపెనీలు ధరలు పెంచాయని ప్రభుత్వం ఇప్పుడు చెప్పడం ప్రజల చెవిలో పువ్వులు పెట్టడానికేనని జగన్ ఎద్దేవా చేశారు. "ఒక ప్రభుత్వాన్ని, చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది? వాళ్లు మీవాళ్లు కాబట్టే కదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫీడ్ ధరల పెంపును తాత్కాలికంగా నిలిపివేశామంటూ ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని హితవు పలికారు. పెంచిన ధరలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని, రైతుల పక్షాన వైసీపీ అండగా నిలుస్తుందని జగన్ స్పష్టం చేశారు.

# 'మనమిద్దరం కలిసుంటే ఈ ప్రపంచమే ప్రత్యేకం'

మొదటిపేజీ తరువాయి - షీ జిన్‌పింగ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కేవలం వాణిజ్యం మాత్రమే కాకుండా ఇతర అంతర్జాతీయ రాజకీయ అంశాలపై కూడా ఇద్దరు నేతలు ఎంతో లోతుగా చర్చలు జరిపారు. ఈ శిఖరాగ్ర సమావేశం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఎంతో తోడ్పడుతుందని ఇద్దరు నేతలు బలంగా అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల బంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

**ఉత్తర కొరియా అంశంపై ఒత్తిడి**

ఉత్తర కొరియా అణు పరీక్షల విషయంలో చైనా మరింత కఠినంగా వ్యవహరించాలని ట్రంప్ కోరారు. ఆ దేశంపై ఆర్థిక ఒత్తిడి పెంచాలని షీ జిన్‌పింగ్‌కు సూచించారు. ప్రాంతీయ శాంతి నెలకొల్పడానికి చైనా తన ప్రభావాన్ని వాడాలని విజ్ఞప్తి చేశారు. అణు ముప్పును అరికట్టడానికి ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి.

**భారీ వాణిజ్య ఒప్పందాలు**

ఈ సదస్సులో కొన్ని బిలియన్ డాలర్ల విలువైన వ్యాపార ఒప్పందాలు కుదిరాయి. అమెరికా కంపెనీలకు చైనా మార్కెట్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని ట్రంప్ కోరారు. గతంలో ఉన్న వాణిజ్య లోటును తగ్గించుకోవాలని ఇద్దరు నేతలు అంగీకరించారు. ఇరు దేశాల మధ్య వ్యాపార బంధం పరస్పర ప్రయోజనకరంగా ఉండాలని చర్చించారు.

**ఇద్దరు నేతల మధ్య స్నేహం**

ట్రంప్, జిన్‌పింగ్ మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యం ఈ పర్యటనలో హైలైట్‌గా నిలిచింది. దౌత్యపరమైన అంశాలే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఇద్దరూ ఎంతో సాన్నిహిత్యంగా కనిపించారు. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా విదేశాంగ విధానంలో చైనాకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన స్పష్టం చేసింది.

# అన్ని మతాలు ఒక్కటే

మొదటిపేజీ తరువాయి - తమిళనాడు ప్రభుత్వం వేత్రివేల్ నియామకాన్ని అధికారికంగా ఖరారు చేసింది. ఆ తర్వాత 24 గంటల్లోనే యూటర్న్ తీసుకుని ఆయనను పదవి నుంచి తొలగించింది. ఈ వివాదం నేపథ్యంలో విజయ్ గతంలో తన విశ్వాసాలు, దైవభక్తిపై మాట్లాడిన ఒక పాత ఇంటర్వ్యూ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బీస్ట్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్‌తో జరిపిన సంభాషణలో విజయ్ తన వ్యక్తిగత విశ్వాసాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన తల్లి హిందువు, తండ్రి క్రిస్టియన్ అని, వారిది ప్రేమ వివాహమని గుర్తుచేసుకున్నారు. తన తల్లిదండ్రులు తనపై ఏ విషయంలోనూ నిర్బంధం విధించలేదని, అదే స్వేచ్ఛను తాను తన పిల్లలకు ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తాను ప్రగాఢ విశ్వాసమున్న భక్తుడినని విజయ్ స్పష్టం చేశారు. "చర్చికి వెళ్లడం నాకు మంచి అనుభూతిని ఇస్తుంది. కేవలం చర్చిలకే కాదు, పిల్లార్‌పట్టి వినాయక ఆలయానికి, తిరునల్లార్ ఆలయానికి కూడా వెళ్లాను. అన్నిచోట్లా ఒకే రకమైన దివ్యమైన అనుభూతి కలుగుతుంది" అని ఆయన అన్నారు. అంతటితో ఆగకుండా 'కత్తి' (2014) సినిమా షూటింగ్ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో ఉన్న ప్రసిద్ధ అమీన్‌పీర్ దర్గాను కూడా సందర్శించానని విజయ్ గుర్తుచేసుకున్నారు. "చర్చి, ఆలయం, దర్గా.. ఏ ప్రార్థనా స్థలానికి వెళ్లినా నాకు ఒకే రకమైన దైవిక భావన కలుగుతుంది" అని ఆయన ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

**సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్**

తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపుడీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్ ఈ నిర్ణయంతో 16 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి ప్రభుత్వంపై ఏటా రూ.1,230 కోట్ల అదనపు భారం 2026 జనవరి 1 నుంచే ఈ పెంపు వర్తింపు తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.


# లాయర్ దుస్తుల్లో హైకోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ

మొదటిపేజీ తరువాయి - అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై దాఖలైన కేసు విచారణ కోసం ఆమె నేడు కోర్టుకు హాజరయ్యారు. 15 ఏళ్ల టీఎంసీ పాలన ముగిసిన తర్వాత జరిగిన దాడులు, రాజకీయ ప్రతీకార చర్యలపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి ఆమె స్వయంగా రంగంలోకి దిగడం విశేషం. సీనియర్ నేత కళ్యాణ్ బెనర్జీ కుమారుడు శీర్షణ్య బందోపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా ఈ విచారణ జరుగుతోంది. న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని నిరూపించడానికి మమత ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. "ద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా, నిజం కోసం మమతా బెనర్జీ పోరాటం కొనసాగుతుంది" అని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా పేర్కొంది. బీజేపీ అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె ఎప్పటికప్పుడు పోరాడుతున్నారని తెలిపింది.

**అడ్వొకేట్ దుస్తుల్లో కోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ**

ఆమె న్యాయవాద హోదాపై ఆరా తీసిన బీసీఐ కోర్టులో లాయర్‌గా వాదనలు వినిపించిన మమతా బెనర్జీ ఆమె న్యాయవాద హోదాపై వివరణ కోరిన భారత బార్ కౌన్సిల్ రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని బెంగాల్ బార్ కౌన్సిల్‌కు ఆదేశం ఎన్నికల అనంతర హింసపై దాఖలైన పిల్‌లో వాదనలు ఇదొక అనవసర విషయమన్న ప్రస్తుత సీఎం సువేందు అధికారి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ న్యాయవాద హోదాపై భారత బార్ కౌన్సిల్ (బీసీఐ) ఆరా తీస్తోంది. గురువారం ఆమె కలకత్తా హైకోర్టులో న్యాయవాది దుస్తులు ధరించి ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో వాదనలు వినిపించడమే ఇందుకు కారణమైంది. ఈ పరిణామంపై స్పందించిన బీసీఐ, ఆమె న్యాయవాద వృత్తికి సంబంధించిన పూర్తి వివరాలను రెండు రోజుల్లోగా అందించాలని పశ్చిమ బెంగాల్ బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. మమతా బెనర్జీ ఎన్‌రోల్‌మెంట్ నంబర్, నమోదు చేసుకున్న తేదీ, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు (2011-2026) ప్రాక్టీస్‌ను నిలిపివేశారా లేదా, తిరిగి ఎప్పుడు పునరుద్ధరించుకున్నారు వంటి వివరాలను సమర్పించాలని బీసీఐ తన లేఖలో కోరింది. రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగినందున, ఆమె న్యాయవాద వృత్తి హోదాపై వాస్తవాలను ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉందని బీసీఐ స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ రికార్డులను భద్రపరచాలని, ఎలాంటి మార్పులు చేయరాదని కూడా ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన హింసపై దాఖలైన పిల్‌పై విచారణ సందర్భంగా మమత, ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. తన ట్రేడ్‌మార్క్ తెలుపు చీరపై నల్లకోటు ధరించి కోర్టుకు హాజరైన ఆమె, రాష్ట్రంలో మహిళలు, మైనారిటీలపై దాడులు ఆందోళనకర స్థాయికి చేరాయని ఆరోపించారు. తాను 1995లోనే న్యాయవాదిగా నమోదు చేసుకున్నానని, క్రమం తప్పకుండా సభ్యత్వాన్ని పునరుద్ధరించుకుంటున్నానని ఆమె ధర్మాసనానికి వివరించారు. ఈ పరిణామంపై ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి స్పందిస్తూ.. "నాకు చాలా పనులున్నాయి. అనవసరమైన విషయాల గురించి ఆలోచించడానికి సమయం లేదు" అని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో, భవానీపూర్ నియోజకవర్గంలో సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన విషయం తెలిసిందే.

## శివాలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి




**పత్తికొండ మే 14 అఖండ భూమి న్యూ స్ :**పత్తికొండ పట్టణంలోని యశోద డ్రి ల్లింగ్ కాలనీ శివాలయంలో ఆలయ క మిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వ హించిన మహా గణపతి పూజ,సుబ్రహ్మ ణ్యం స్వామి పూజ,నాగపడగల ప్రతిష్ఠ, శ్రీ ఆంజనే యస్వామి దర్శనం మరియు రుద్రాభిషే క కార్యక్రమాలలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ భక్తిశ్ర ద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్ర త్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎ మ్మెల్యే ప్రజలందరూ ఆయురారోగ్యాల తో,ఆనందంగా జీవించాలని ప్రార్థించా రు.అలాగే సకాలంలో వర్షాలు కురిసి రై తన్నలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని వేడుకున్నారు.అనంతరం ఆలయ కమి టీ సభ్యులు శాలువ వేసి పూలమాలతో సత్కరించారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన.మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి




**పత్తికొండ మే 14 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రా మంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కుడు విరుపాక్షి నూతన గృహప్రవేశ ఆ హ్వాన కార్యక్రమంలో గురువారం పత్తి కొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కి పెద్ద హుల్తి గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకు లు,మాజీ సర్పంచ్,జిల్లా కమిటీ సభ్యు లు,గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వా నించారు.అనంతరం గ్రామ ప్రజలతో ఆ త్మీయంగా ముచ్చటించిన మాజీ ఎమ్మె ల్యే.ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు.కార్యక్రమంలో పార్టీ నాయకు లు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరిం చిన ఓబులేసు

ఘనంగా సత్కరించిన రెవెన్యూ సిబ్బం ది.




**పత్తికొండ మే14 అఖండ భూమి న్యూ స్:** పత్తికొండకు నూతన రెవెన్యూ డివి జనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన ఓబులేసు పత్తికొండ తాసి ల్దార్ ,తుగ్గలి మండల తహసిల్దార్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారు లు,సిబ్బంది హృదయపూర్వకంగా కలి సి ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా ఆర్డీవో ఓబులేసుకి శాలువా క ప్పి,పూలమాల వేసి అభినందనలు తె లియజేశారు.పత్తికొండ మండలం తుగ్గ లి మండల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చే యాలని ఆకాంక్షిస్తూ అధికారులు శుభా కాంక్షలు తెలిపారు.అలాగే రెవెన్యూ శా ఖలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్ర త్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాక ర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్, ఆ ర్ఐ వెంకట్ రాముడు,వీఆర్వోలు కాశీ రంగస్వామి,నాగేంద్ర,సచివాలయ టెక్ని కల్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పా ల్గొన్నారు.నూతన ఆర్డీవో ఓబులేసుగా రు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సే వలు అందించేందుకు అధికారులు స మన్వయంతో పనిచేయాలని సూచించి నట్లు తెలిపారు.

## సున్నిపెంట 2 టౌన్ సిఐ గంటా సుబ్బారావు తో చర్చలు జరిపిన ఆలయాలకు సంబంధించిన యాజమాన్యం




**శ్రీశైలం మే 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు డిఎస్పీ పర్యవేక్షణలో సుండి పెంట లో ఉన్న దేవాలయాల ఇన్చార్జిలను ని పిలిపించి సీసీ కెమెరాలు గురించి నోటీస్ ఇవ్వటమైనది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ మెజర్మెంట్స్ యాక్ట్ 2013,మేరకు మీరు అందరూ తప్పనిసరిగా గుడి లోపల బయట సీసీ కెమెరాలు అమర్చుకోవాలని , అదే విధంగా వాచ్మెన్ల నియమించుకోవాలని, కరెంటు పోయినప్పుడు జనరేటర్ గాని సోలార్ సిస్టం కూడా అందుబాటులో ఉండాలని ఇతర ముఖ్య జాగ్రత్తలు ఆలయాల యొక్క ఇన్చార్జీల అందరూ సీసీ కెమెరాలు, లైటింగ్ మరియు వాచ్మెన్లు ఇంకా మీరు చెప్పిన సూచనలు తప్పక పాటిస్తామని దేవాలయాల యొక్క యాజమాన్యాలందరూ మీరిచ్చిన సలహాలు సూచనలు తప్పక పాటిస్తామని సున్నిపెంట అనేక దేవాలయాల కు సంబంధించిన యాజమాన్యం తెలియజేశారని సున్నిపెంట టూ టౌన్ సీఐ గా శీట సుబ్బారావు తెలిపారు

## దేశ ప్రధాని మాటలను ఆచరణలో పెట్టిన ఏపీ ఉప ముఖ్యమంత్రి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్):** కాన్వాయ్ సగానికి కుదించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. పెట్రోలు, డీజిల్ వాడకం తగ్గించాలన్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుని అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జెడ్ కేటగిరీ భద్రత ఉన్న పవన్ కళ్యాణ్ తన వాహన శ్రేణిలో 50 శాతం వాహనాలు తగ్గించాలని తన భద్రత అధికారులకు స్పష్టం చేసిన డిప్యూటీ సిఎం అందుకు అనుగుణంగా గురువారం నుంచి కాన్వాయ్ లో మార్పులు చేశారు.

## రాజంపేట మండలంలో జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 14 (అఖండ భూమి న్యూస్):** రాజంపేట మండలంలో నిర్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఎటువంటి కుటుంబం మిగలకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి సహకారం పొందాలని తెలిపారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అధికారులు నిర్దేశిత గడువులోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు

పారిశుభ్రమైన పుల్లల చెరువు నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి,... పొట్ల గోవింద్





**పుల్లల చెరువు మే 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువులోని పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మండలంలోని 19 పంచాయతీల పారిశుధ్య కార్మికుల కు ఆధునిక సదుపాయాలతో కూడిన మూడు చక్రాల చెత్త సేకరణ రిక్షాలు 27, తడి, పొడి చెత్త సేకరణ డబ్బాలు మరో 162, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్బాబు ఆదేశాల మేరకు పుల్లల చెరువు మండల అధ్యక్షుడు కందుల వెంకటయ్య, పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షుడు పోట్ల గోవిందు వీరి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రిక్షాలలో తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించే ప్రత్యేక విభాగాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా చెత్తను వర్గీకరించి, పర్యావరణ పరిరక్షణతో పాటు చెత్త నుంచి సంపద సృష్టి అనే లక్ష్యాన్ని సాధించ వచ్చని తెలిపారు. తడి చెత్త ద్వారా కంపోస్ట్ తయారీ, పొడి చెత్తను రీసైక్లింగ్కు పంపించడం ద్వారా అదా యం వస్తుందని చెప్పారు. పరిశుభ్రమైన యర్రగొండపా లెం నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల న్నారు. ఇంటివద్ద నుంచే తడి చెత్త, పొడి చెత్తను వేర్వే రుగా ఇవ్వడం అలవాటు చేసుకుంటే పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. చెత్తను సరైన విధంగా నిర్వహిస్తే అది సమస్యగా కాదని, సంపదగా మారుతుందని తెలిపారు. పారిశుధ్య కార్మికులు మన సమాజానికి వెన్నెముక లాంటివారని, వారి సేవలు అమూల్యమైనవన్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి పనితీరును మరింత మెరుగుపరచడం మా లక్ష్యం అన్నారు. పారిశు ధ్య కార్మికుల కృషిని అభినందిస్తూ, వారి సంక్షేమం, పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలి పారు... ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, ,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు,, ఎం పి డి వో మరియదాసు , రెంటపల్లి సుబ్బారెడ్డి , పయ్యావుల ప్రసాద్, గజ్వల్లి భాస్కర రావు,పల్లపాటి బాధరయ్య,పాతకోటి రామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్కయ్య, డిప్యూటీ ఎంపీడీఓ హనుమంతరావు,అధికారులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాలు ఈర్ష్యపడేలా చంద్రబాబు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు : ప్రత్తిపాటి

ఆర్థిక కష్టాలున్నా ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడటం లేదు.

రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధనలో లోకేశ్ దే ప్రధాన భూమిక.

సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు.

రూ.55 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట మే 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడటం లేదని, ప్రజల సంతోషానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడేలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సంక్షేమం అమల్లో మార్గదర్శిగా నిలుస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని మూడు వార్డుల్లో రూ.55 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు ప్రత్తిపాటి గురువారం స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. 17వ వార్డులో రూ.26 లక్షలతో, అదే వార్డులో అంకమ్మ తల్లి దేవాలయం వద్ద రూ.17 లక్షలతో, 12వ వార్డులో రూ.8 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు, 14వ వార్డులో రూ.4 లక్షలతో నిర్మించే డ్రైన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ఏఐ, క్వాంటమ్ పై అవగాహనతోనే యువత భవిష్యత్ కు భద్రత...**

పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల నమ్మకం, విశ్వాసం పొందడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయం సాధించారని, రాష్ట్రం స్వల్పకాలంలో రూ.25 లక్షల కోట్లపెట్టుబడులు సాధించడంలో మంత్రి లోకేశ్ ప్రధాన భూమిక పోషించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. యువనాయకుడి నేతృత్వంలోనే ప్రభుత్వం త్వరలో 25 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేర్చబోతోందన్నారు. నిరుద్యోగుల ఆశలు, ఆకాంక్షల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందన్నారు. రాష్ట్ర యువత ఏఐ, క్వాంటమ్ వంటి నూతన సాంకేతికాంశాలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్ కు మంచి భద్రత ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. పనిచేసే ప్రభుత్వంలో ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయని, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే చేరుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం చంద్రబాబు నాయకత్వం ఉంటే అన్నివర్గాలకు, అన్నిప్రాంతాలకు సరైన న్యాయం దక్కుతుందనే పూర్తి విశ్వాసం ప్రజల్లో కనిపిస్తోందన్నారు.

**4 నెలల్లో శ్మశాన వాటికల్లో అత్యాధునిక వసతులు..**

పట్టణాభివృద్ధి కోసం మంత్రి నారాయణ రూ.5 కోట్ల నిధులు కేటాయించారని, వాటితో ప్రజల కనీస సౌకర్యాలు తీర్చడంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని మూడు ప్రధాన మతాల శ్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. మరుభూముల్ని సకల సౌకర్యాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దడంతో పాటు, వాటి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఈ పనులు 4 నెలల్లో పూర్తయ్యేలా చూడాలని ఇప్పటికే అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, పుల్లగూర భరత్, తుపాకుల అప్పారావు, గుంజి వీరంజీ, గెరా రాము, పిల్లి లెనిన్, షేక్ బాజీ, బీడింగ్ కరీముల్లా, మచ్చా వెంకటేశ్వర్లు, వేటపాలెం సుభాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాతులూరులో ప్రైవేటు సంస్థ ఆగడాలు ఎక్కువయ్యాయి

- బండారుపల్లి సత్యనారాయణ
- సాతులూరు వద్ద రైతుల ధర్నా
- హైవేపై నిలిచిన వాహనాలు




**చిలకలూరిపేట మే 14 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు - కర్నూలు హైవేపై నాదెండ్ల మండలం సాతులూరు వద్ద గురువారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. సాతులూరు నుండి చందవరం వెళ్లే దారిలో ఉన్న ఏ.ఎం.అర్. సంస్థ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు, రైతులు భారీ ధర్నా చేపట్టారు. తమ వాహనాల రాకపోకలపై ప్రతిసారి డబ్బులు అడగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హైవేపై ట్రాక్టర్లు అడ్డుపెట్టి నిరసన తెలిపారు. ఈ క్రమంలో రైతులు,ఏ.ఎం.అర్.సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తక్షణమే ఈ వసూళ్ళను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరిస్థితిని గమనించిన నాదెండ్ల, నరసరావుపేట గ్రామీణ పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, సాతులూరులో రైతులు చేపట్టిన నిరసనకు తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ తన సంఘీభావాన్ని తెలియజేస్తూ రైతులకు అండగా ధర్నాలో పాల్గొన్నారు. దీంతో ధర్నా కార్యక్రమం తీవ్రరూపం దాల్చింది. బండారుపల్లి రంగ ప్రవేశంతో స్థానికులు పెద్దఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. దీంతో రహదారిపై కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచాయి. రోడ్డుకు అడ్డంగా రైతులు తమ ట్రాక్టర్లను అడ్డుగా పెట్టడంతో ద్విచక్రవాహనాలు సైతం ముందుకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న నాదెండ్ల పోలీసులు సాతులూరు చేరుకుని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వారు ససేమిరా అనడంతో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి రైతులకు సర్దిచెప్పారు. తెలుగుదేశం పార్టీ రైతులకు అండగా ఉంటుందని, మరోసారి గ్రామంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. పొలాల్లో ఎత్తుపల్లాలను సరి చేసే పనులు చేసుకున్నా డబ్బులు చెల్లించాలని రైతులను వేధించడాన్ని ఆయన ఖండించారు. బండారుపల్లి హామీ కొద్దీ రైతులు తమ నిరసనను విరమించారు.



# ఈనెల 20న రంపచోడవరంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం

అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 14 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 20న ఉమ్మడి అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సమావేశం రంపచోడవరంలో నిర్వహిస్తున్నట్లు అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. రంపచోడవరం లో 20 తేది బుధవారం నిర్వహించే ఈ సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ సిపిఐ పార్టీ సమితి సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ సమితి సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరై సమితి సమావేశాన్ని విజయవంతం చేయాలని సత్యనారాయణ కోరారు.

# “భూసారాన్ని అభివృద్ధి చేసుకోవాలి : ఎ డి ఏ ఎన్.మోహన్ రావు







**అనంతపురం ( ఏబీ నెట్వర్క్ ) మే 14 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్.ఎన్.మోహన్ రావు ఆధ్వర్యంలో పెదకాకాని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ‘ధాత్రి మాత బచావో అభయాన్’ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులందరికీ మరియు పెదకాకాని మండలంలోని ఎరువుల వ్యాపారులకు మరియు రైతులకు,అధిక ఎరువుల వాడకంపై నియంత్రణ కొరకు అవగాహన కార్యక్రమము జరిగినది.రైతులు రసాయనిక ఎరువులు అధికంగా వాడుట వలన భూములు సారవంతం కోల్పోయి, చవుడు బారుతున్నాయని తెలిపారు, దీని నివారణకు ఒకటే మార్గమని, రైతులు పచ్చిరొట్ట ఎరువులయిన జీలుగ, జనుము, పిల్లిపెశర విత్తనాలు వేసుకుని, పైరు 45 రోజులపుడు కలియ దున్నాలని తెలిపారు, దీనితో పాటు సూపర్ ఫాస్ఫేట్ ఎరువును వేసుకున్నట్లయితే భూమి బాగా గుల్లబారి, సారవంతం అవుతుందని తెలిపారు, మరియు రైతులకు ఎరువుల వాడకంపై, వాటి యొక్క మోతాదుపై, ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వేయాలో ,రైతులు ఎంత వేస్తున్నారు అనేదానిపై అవగాహన కల్పించారు . ఎరువుల వాడకంలో పచ్చిరొట్ట పంటలు వేసుకున్నచో భూసారం పెరుగుతుందని తెలిపినారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా జీలుగ,జనుము పిల్లి పెసర మొదలైన పచ్చి రొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు.జిలుగ కేజీ 160 రూపాయలు కాగా దాంట్లో 80 రూపాయలు సబ్సిడీ పోను ఒక కేజీ 80 రూపాయలకు ఇవ్వబడును.అలానే జనుము కేజీ 150 రూపాయలు కాక 77 రూపాయలు సబ్సిడీ పోగా 77 రూపాయలకు కేజీ ఇవ్వబడును.అలానే పిల్లి పెసర కేజీ 196 రూపాయలు కాగా 98 రూపాయలు సబ్సిడీ పోను కేజీ 98 రూపాయలకు ఇవ్వబడుతుంది.కనుక రైతు సోదరులందరూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నేల సారాన్ని పెంచుకోవాలని కోరుకునే ప్రతి రైతు పచ్చిరొట్ట పంటలు వేసి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధించడంలో కీలకపాత్రను పోషించి పంటల ఉత్పాదకతను మెరుగుపరచడంలో గణనీయమైన పాత్ర పోషించాలని కోరినారు. తదుపరి రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎరువుల పంపిణీ ఎలా చేయాలన్నది అనే దానిపై సూచనలు ఎరువుల వ్యాపారులకు చెప్పడం జరిగినది.తప్పనిసరిగా డిమాండ్ ఉన్న ఎరువులు అమ్మేటప్పుడు తప్పనిసరిగా రైతు యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ నకలు తీసుకొని మాత్రమే పంపిణీ చేయాలని చెప్పినారు.మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్ మాట్లాడుతూ ఇన్పుట్ డీలర్లు రైతులకు ఎరువులను, పంటల వారీగా, విడతల వారీగా ఇవ్వాలని తెలిపారు, ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువుల కొరత లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలంలోని రైతు సోదరులు, ఇన్పుట్ డీలర్లు మరియు, గ్రోమోర్ మేనేజర్,పిఎసిఎస్ సీఈవోలు,వెంకటేశ్వరరావు, కిషోర్ మరియు శ్రీనివాసరావు గార్లు పాల్గొనినారు.

# ఇదేం గాలి దుమారం బాబోయ్.. దెబ్బకి గాల్లోకి లేచాడు

# యూపీలో 89 మందిని పొట్టనపెట్టుకున్న తుఫాను ..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్):** బరేలీ: ఉత్తర ప్రదేశ్?లో గాలి దుమారం సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. ఏకంగా మనిషి గాల్లో 100 మీటర్ల ఎత్తు లేచి కింద పడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటన బరేలీలో జరిగిందని తెలిసింది. బరేలీలో గంటకు దాదాపు 90 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలుల కారణంగా తుఫాను సంభవించింది. 50 ఏళ్ల వ్యక్తి ఒక రేకుల షెడ్డుతో సహా గాలిలోకి లేచి కిందపడ్డాడు. దాదాపు 50 అడుగుల ఎత్తుకు గాలి ఆ వ్యక్తిని విసిరేసింది. అతను సుమారు 100 మీటర్ల దూరంలో బిఉన్న ఒక పొలంలో పడ్డాడు. అతని చేయి విరిగింది. ఆసుపత్రిలో చికిత్స అందించి.. డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఉత్తరప్రదేశ్‌లో బుధవారం మెరుపులు, విపరీతమైన గాలులతో.. ఉరుములతో కూడిన భారీ తుఫాను విరుచుకుపడింది. యూపీలోని పలు జిల్లాల్లో ఈ తుఫాను కారణంగా ఇండ్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తీవ్ర విధ్వంసం జరిగింది. కనీసం 89 మంది మరణించినట్లు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దాదాపు 100 మందికి పైగానే చనిపోయి ఉండొచ్చని అంచనా. ప్రయాగ్‌రాజ్‌లో 21 మంది, సంత్ రవిదాస్ నగర్‌లో 14 మంది, ఫతేపూర్‌లో 11 మంది, మరియు మీర్జాపూర్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. తుఫానుల కారణంగా చెట్లు కూలిపోవడం, ఇళ్లు దెబ్బతినడం, గోడలు కూలిపోవడంతో ఉన్నావ్, బదౌన్, బరేలీ మరియు ప్రతాప్‌గఢ్‌తో సహా పలు ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరిగింది. బుధవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11.30 గంటల మధ్య ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని గాలి దుమారంతో కూడిన దుమ్ముధూళి తుఫాను అతలాకుతలం చేసింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “విద్యా వారోత్సవ”సమావేశాలు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “విద్యా వారోత్సవ”సమావేశాలు

- విద్యార్థులు-తల్లిదండ్రులతో సమావేశం మరియు పూర్వ విద్యార్థులకు సన్మానం
- రక్తదాన ఆవశ్యకతపై అవగాహన కల్పించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్
- ‘ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక’లో భాగంగా కార్యక్రమాలు





**బెల్లంపల్లి మే 14(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి “ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “విద్యా వారోత్సవాల్లో”భాగంగా నాలుగో రోజు అయిన గురువారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ/పీజీ కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో మరియు పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.తల్లిదండ్రులు ఇంటి వద్ద విద్యార్థులను చక్కగా చదివించాలని సూచించారు.కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ కంబాల మురళీక్రిష్ణ తదితర పూర్వ విద్యార్థులను సన్మానించారు.

**రక్తదానం ప్రాణదానంతో సమానం**

విద్యా వారోత్సవాల నాలుగో రోజు రక్తదానం ఆవశ్యకతపై ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యాపకులకు, విద్యార్థులకు,బోధనేతర సిబ్బందికి అవగాహన కల్పించారు.రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు.ఈ విషయంలో అందరూ మానవత్వంతో ఆలోచించాలని పిలుపునిచ్చారు.

**ల్యాబులు,తరగతి గదుల పరిశీలన**

ఈ సందర్భంగా కళాశాలలోని సైన్స్ ల్యాబ్ లను అలాగే తరగతి గదులను ప్రిన్సిపాల్,బోధన,బోధనేతర సిబ్బంది సందర్శించారు.వాటి యొక్క నిర్వహణ తీరు సరిగా ఉందా లేదా అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని రాజంపేట, అరగొండ, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా లారిలో లోడింగ్ చేస్తున్న ప్రక్రియ ను దగ్గరుండి పరిశీలించారు. రాజంపేట మండలం, అరగొండ ాాజా పరిధిలోని అరగొండ గ్రామంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.సందర్శన సమయంలో లారీలోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని ణవీ మీుతీనిటవవ ను కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ పర్యటనలో డి సి ఓ, డి సి ఎస్ ఓ, డి ఎం సి ఎస్, డి ఎం మార్కెట్, డి ఎం ఓ, ఎం ఎస్ ఓ తహసీల్దార్, ఎం ఏ ఓ, ఎంఈఓ లు, సర్పంచులు, పి ఎ సి ఎస్ చైర్మన్లు, పిఏసిఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది...!

## చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీలోని 7వ వార్డుకు చెందిన జెల్ల నాగరాజు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము బుధవారం నాడు చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ...పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు..ఈ సందర్భంగా జెల్ల నాగరాజు దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు..ఈ గృహ ప్రవేశ కార్యక్రమముకు చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం, 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ-వెంకన్న, 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కో-ఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ-వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సలీమా-షరీఫ్, వార్డు ఆఫీసర్స్ జి.శ్రీరాములు, బి. సాయిరాం, బిల్ కలెక్టర్ జి. రమేష్ ఐతరాజు మల్లేష్,పున్న సైదులు పాల్గొనడం జరిగింది...

# విద్యా వారోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ సమావేశం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో గురువారం రాజంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మండలంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో క్లాస్ రూమ్‌ల నిర్మాణ అవసరాన్ని , మారమ్మత్తుల అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఏఈ పీఆర్ ను వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధుల నుంచి 50 శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మిగితా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎవశీ రాజు, ఎమ్మార్వో, హెచ్ఎం. ఈశ్వర్, సర్పంచ్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన : మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు...!






**మే 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్.బి.ఐ బ్యాంకు పక్కన నూతనంగా సూర్య ఆగ్రో ఏజెన్సీస్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్ షాపును బుధవారం రోజున ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుల మందులు ఎరువులు అందించాలని ఆయన సూచించారు..ఈ కార్యక్రమంలో చండూరు నాయకులు హైమద్ రైతులు నాతాల బక్కారెడ్డి, నాతాల అంజిరెడ్డి, కొల్లు మల్లారెడ్డి, దోనాల వెంకట్ రెడ్డి, గాదే నారాయణరెడ్డి, గంటే కంపు అశోక్, ఏపూరి లింగయ్య, ఆకులపల్లి ఇంద్రయ్య, గురుజాల ముత్తయ్య, రంగునేని కిరణ్ రావు, మండల కృష్ణ, జెట్టి శంకర్, నరాముల వెంకన్న, బత్తుల జలంధర్, దామర యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన : మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మరియు జిల్లా డీసీసీ అధ్యక్షులు...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 14 (అఖండ భూమి న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమం మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నల్లమల్ల ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు స్వాగతం పలికిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డిసిసి పున్న కైలాష్ నేత, అనంతరం చెట్ల చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో వారితో కలిసి సందర్శించడం జరిగింది..తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్, కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డీసీసీ పున్న కైలాష్ నేత కలిశారు.

# చిన్నారులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

## ఘనంగా జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో చిర్రబోయిన శ్రీనాథ్ యాదవ్ కుమార్తె మరియు కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది..ఈ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిండు మనసుతో ఆశీర్వదించారు..అనంతరం శ్రీనాథ్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..వస్త్రాలంకరణ మహోత్సవం అనంతరం, జిల్లా కేంద్రంలో జరిగిన పలు శుభకార్యాలకు మరియు వివిధ వార్డులలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు పున్న కైలాష్ నేత హాజరయ్యారు..కాంగ్రెస్ పార్టీ సామాన్యుడి పక్షాన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి పలు సూచనలు చేశారు..ఈ కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడితో పాటు కాంగ్రెస్ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త చిర్రబోయిన బాలాజీ, ఎన్.ఎస్.యు.ఐ ఓయూ నాయకులు బట్టపోతుల మోహన్ తదితరులు పాల్గొన్నారు..అంతేకాకుండా, డీసీసీ పున్న కైలాష్ నేత టీం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రముఖులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు...

# చింతలూరులో మాజీ ఎమ్మెల్యే పర్వత పర్యటన

వివాహా వేడుకకు హాజరై వధూ వరులను ఆశీర్వదించిన పర్వత



**ప్రత్తిపాడు, మే 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మైలపల్లి సత్యనారాయణ,రత్నం తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని పరిస్థితులపై ఆయన నాయకులను అడిగి తెలిసుకున్నారు. అనంతరం మైలపల్లి విశ్వాస్ రాజు,విజయ్ కుమారి ఇంటి వద్ద జరుగుతున్న వినయ్ కుమార్,జెస్సి జాయ్ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే పర్వత హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎం విశ్వాస్ రాజు ఇంటి వద్ద నిర్వహించిన శుభ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు గుడాల వెంకటరత్నం,సీఆర్పీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,ఊబ కృపావరం,జి సుందర్రావు,పాస్టర్లు ఎలేషా కాళీ, డి.సాలెంరాజ్,ఎం నాని బాబు,సామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రోమ్ లు కేటాయిస్తాం




**బెల్లంపల్లి మే 14 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్ లో బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34 వార్డుల నుండి అర్హులైన నిరుపేదలకు లక్కీ డ్రా నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... ఈ లక్కీ డ్రా ద్వారా లబ్ది పొందిన వారికీ ముందుగా శుభాకాంక్షలు తెలిరాజేశారు. ఈరోజు అర్హులుగా ఉండి డబుల్ బెడ్ రూమ్ రాని వారు ఎలాంటి నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ళు పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్లు ఇస్తున్నారన్నారు. కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడం జరుగుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు తహసిల్దార్,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది లబ్దిదారుల ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా జరుగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కొంతమంది కావాల్సుకొని రాజకీయ లబ్ధి కోసం గొడవ సృష్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను ఇబ్బంది పెట్టే విధంగా బీఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు ప్రయత్నించిన తీరు సిగ్గుచేటు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇడ్ల కేటాయింపు విషయంలో ఎవరైనా ఇప్పటికే దళారులను నమ్మి డబ్బులు ఇచ్చి ఉంటే వెంటనే వారి వద్ద నుంచి మీ డబ్బులు వసూలు చేసుకొండని వారు సూసించారు. ఎవరైనా దళారులు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకువస్తే వారికీ సహాయం అందిస్తామని పేర్కొన్నారు.

# శ్రీ రుక్మిణి పురం గ్రామ సభకు ఐదు అర్జీలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం స్వర్ణ గ్రామమైన శ్రీ రుక్మిణి పురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభకు ఐదు అర్జీలు అందాయని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన్ మంత్ వన్ విలేజ్ 4 విజిట్ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామ సభలు ప్రతి గురువారం నిర్వహిస్తున్నామన్నారు ఈ గ్రామ సభలో ప్రజల సమస్యలను అభ్యర్థులను స్వీకరించి దరఖాస్తులకు సంబంధించిన శాఖల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు అలాగే గ్రామస్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు. అర్జీలతోపాటు భూమికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కూడా అందజేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్వేర్ సిలోమాను ఖాన్ ఆర్ఐ ముక్కంటి విఆర్ఓ బాలయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# కాకినాడ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు



**ప్రత్తిపాడు మే 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాద వెంకటరమణ,కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ కలెక్టర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ మోకా పవన్ కుమార్,డాక్టర్ కృష్ణవేణి,డాక్టర్ ప్రశోభ్ కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ,వైద్య సేవల అభివృద్ధి,అత్యవసర సేవలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,పాఠశాలల్లో ప్రాణరక్షణ శిక్షణ,ఆరోగ్య శిబిరాల నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని వైద్యుల సంఘం ప్రతినిధులు కలెక్టర్‌కు తెలిపారు. వైద్యుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్న కలెక్టర్,ప్రజారోగ్య కార్యక్రమాల్లో వైద్య వర్గాల సహకారం కీలకమని అభినందించారు.

# కొత్తపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రబల ఊరేగింపు



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతులు ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా ప్రత్యేక ప్రభలన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తపాలెం గ్రామం నుండి ఆకురాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వరకు తీన్మార్ డ్రమ్స్ డప్పు వైద్యాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా యువత డాన్సులు చేస్తూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు రాత్రికి కొత్తపాలెం గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా కొత్తపాలెం గ్రామస్తులు ప్రభలతో ఊరేగింపుగా ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానానికి వెళ్లి తిరిగి మరల కొత్తపాలెం గ్రామానికి ఊరేగింపుగా బాణాసంచా కాలుస్తూ సంబరంగా ఈ వేడుకలు జరుపుకుంటారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపియండి



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకు రాజు పల్లి లోని ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా మాచవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు. ముందుగా ఈ ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ పూజారి దిట్టకవి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు అనంతరం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు మహిళలు యూత్ కుర్రవాళ్ళు పాల్గొన్నారు ముందుగా ఆర్యవైశ్యులందరూ ర్యాలీగా కళ్యాణ మండపం వద్ద నుండి ఆకురాజుపల్లి దేవస్థానం వరకు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు

# శ్రీశైలం దేవస్థానం పారిశుద్ధ కార్మికులకు వారి క్షేత్ర పరిశుభ్రత విషయమ్మై, చేతి బ్లౌజులు, మాస్కులు, డెటాల్ బాటిల్స్, 64 మందికి అందజేయడం జరిగింది

శ్రీశైలం దేవస్థానం పారిశుద్ధ కార్మికులకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ప్రసాదము తోపాటు శాలువా సత్కారం చేయడం జరిగింది.













**శ్రీశైలం మే 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీఅన్నపూర్ణాదేవి ఆధ్యాత్మిక గృహస్థాశ్రమం శివోహం టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులైన అంతిరెడ్డి అరవింద రెడ్డి గారి పెళ్లిరోజు శుభ సందర్భంగా మే 14 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో శ్రీశైల దేవస్థానం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల పారిశుద్ధ కార్మికులకు స్వామివారి ప్రసాదము మరియు శాలువా సత్కారం చేస్తూ...! వారి వారి విధులను అనుసరించి క్షేత్రం శుద్ధి చేయడం జరుగుతుంది కాబట్టి వీరిని దృష్టిలో ఉంచుకొని డెటాల్ బాటిల్స్, చేతిబ్లౌజులు, మాస్కులు ఈరోజు దేవస్థానం పారిశుద్ధ కార్మికులను గుర్తించి వారి వారి విధులకు ఉపయోగపడేలా అందజేయడం జరిగింది. నిరంతరం క్షేత్రంలో భక్తుల కోసం వీధులు మరియు దేవస్థానం అంతర్భాగంలో మరియు అండర్ డ్రైనేజ్ విషయాల పట్ల నిరంతరం సేవ చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు చేతులు కడుక్కునేందుకు సోప్స్, చేతి బ్లౌజులు, సాక్షులు, మాస్కులు, వీటితో పాటు వారి కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని, జనరల్ ఇన్సూరెన్స్ కూడా వీరికి ఏర్పాటు చేయాలని, మీడియా ముఖంగా తెలియపరుస్తూ..! వీరి వేతనాలు కూడా 15వేల నుండి పెంపు చేసి, వీరి సర్వీసును గుర్తించి, వీరికి సరైనటువంటి న్యాయం చేసే బాధ్యత దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మరియు దేవాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ కమిషనర్ మరియు దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాధ్యత వహించాలని, ఈరోజు మీడియా ముఖంగా తెలియపరుస్తున్నాను. క్షేత్రంలో అనేక రకాల విష పదార్థాలను, అనేక రకాల అంటువ్యాధులు వ్యాపించే విధమైనటువంటి చెత్తను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ కార్మికులపై కరుణ చెబితే బాగుంటుందని మీడియా ముఖంగా వీరికి న్యాయం చేయవలసిన అవసరం ఉందని పై అధికారులకు విజ్ఞప్తి తెలియజేస్తున్నా మనీ దేవాదాయ శాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ . అంతి రెడ్డి అరవింద రెడ్డి తెలిపారు,

# సత్యసాయి త్రాగునీటి కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి






**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీ సత్యసాయి త్రాగునీటి కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి -- స్కీంను బోర్డుప్రభుత్వం స్పందించకపోతే మే 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం కార్మిక, రైతు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం శ్రీ సత్యసాయి త్రాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి 5 నెలల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ చెల్లించాలని, అలాగే స్కీంను బోర్డు ద్వారానే కొనసాగించాలని కోరుతూ ఈ రోజు మే 14న గణేనాయక భవన్‌లో నిర్వహించిన కార్మిక, రైతు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1998 సంవత్సరంలో ప్రారంభమైన శ్రీ సత్యసాయి బాబా వాటర్ సప్లై స్కీమ్ ద్వారా సుమారు 9 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతోంది. 850 గ్రామాలకు సేవలు అందిస్తున్న ఈ పథకంలో 543 మంది కార్మికులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు. కరోనా కాలంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోకుండా సేవలందించిన కార్మికులకు నేడు వేతనాలు, గ్రాట్యుటీ బకాయిలు పేరుకుపోవడం దురదృష్టకరమని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. 2021 సంవత్సరం నుంచి స్కీం నిర్వహణను టెండర్ విధానంలో కాంట్రాక్టర్లకు అప్పగించడం, ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం, లబ్ధిదారుల నుంచి 30 శాతం నిధులు వసూలు చేసే నిబంధన అమలు కాకపోవడం వల్ల ప్రతి ఏడాది కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సమావేశం పేర్కొంది. సత్య వాటర్ స్కీం నిర్వహణకు ప్రతి సంవత్సరం కరెంట్ బిల్లులు, రిపేర్లు, కార్మికుల వేతనాలు తదితర ఖర్చులతో కలిపి సుమారు రూ.100 కోట్లు అవసరమవుతున్నాయని సమావేశంలో వివరించారు. 1998లో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా పాడైపోయే స్థితికి చేరుకుందని, దానిని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్న ఈ కీలకమైన పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే పంచాయతీల వద్ద తగిన నిధులు లేక కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నందున, ఈ స్కీంను జిల్లా పరిషత్ లేదా పంచాయతీలకు అప్పగించడం అంటే పథకాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుందని సమావేశం హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ వెంటనే చెల్లించి సమ్మెను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ నెల 18వ తేదీ సోమవారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్వే నాయుడు, ఎస్. నాగేంద్ర కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యేసు రత్నం, సురేష్ కుమార్, ఉపేంద్ర, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, చిరంజీవి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగభూషణం, కెవిపిఎస్ నాయకులు ఓ. నల్లప్ప, కౌలు రైతు సంఘం నాయకులు బాలరంగయ్య, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఐలు జిల్లా కార్యదర్శి సతీష్, ఓపిడిఆర్ నాయకులు ప్రకాష్, ఏఐసిసిటియు నాయకులు వేమన, పట్టణ పేదల సంఘం నాయకులు వీరనారప్ప, సత్యవాడ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజా, రాంరెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు శ్రీనివాసులు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్య సర్వేల వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లలో నమోదు చేయాలి : జిల్లా వైద్య అధికారిణి ఎస్. విజయ ఆదేశాలు



**చెరుకుపల్లి, సిహెచ్ రాంబాబు. రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి మే 14 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో వైద్య, ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న అన్ని సర్వేల వివరాలను ఎప్పటికప్పుడు ఆయా అధికారిక యాప్‌లలో నమోదు చేయాలని జిల్లా వైద్య అధికారిణి ఎస్. విజయ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సర్వేలు ప్రజల ఆరోగ్య స్థితి, వ్యాధి నిర్ధారణ, టీకాలు మరియు ఇతర వైద్య కార్యక్రమాలకు కీలకమైనవి కాబట్టి, ఎలాంటి జాప్యం లేకుండా తక్షణం నమోదు చేయాలని ఆమె హెచ్చరించారు. ఈ రోజు గురువారం మండలంలోని కావూరు, కనగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె వ్యక్తిగతంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య, ఆరోగ్య సర్వేల వివరాల నమోదు ప్రక్రియను ముక్కోబడి పరిశీలించారు. సిబ్బంది పనితీరును అధ్యయనం చేసి, మరింత సమర్థవంతంగా పని చేయాలని, డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం పాటించాలని తగిన సూచనలు చేశారు. ప్రస్తుతం వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో డీహైడ్రేషన్, వేడి సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ఈ కారణంగా ఓఆర్ఎస్ **(Oral Rehydration Solution)** ప్యాకెట్లను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, గ్రామాల్లో తగిన లభ్యతలో అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆమె ఆదేశించారు. ప్రజలకు ఈ ప్యాకెట్లు ఉచితంగా అందించి, వాటి వాడకం గురించి అవగాహన కల్పించాలని కూడా సూచించారు. అంతేకాకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆమె గట్టిగా చెప్పారు. సేవల నిర్వహణలో ఏ రకమైన జాప్యం, అశ్రద్ధ కూడా సహించేది లేదని, శ్రేయోభిరామి చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అంబులెన్స్ సేవలు, వైద్య సామగ్రి లభ్యతను మరింత మెరుగుపరచాలని కూడా సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు సమద్, సాలేహ, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీపై ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీ

వినియోగదారులకు డోర్ డెలివరీ తప్పనిసరి

మూడు రోజుల్లో గ్యాస్ సరఫరా చేయాలి .

ఈ-కేవైసీ ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్



**పుల్లల చెరువు మే 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెర్వు భారత్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో యర్రగొండపాలెం ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్ చంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఏజెన్సీ వద్దకు చేరుకున్న ఆయన అక్కడ ఉన్న గ్యాస్ వినియోగదారులతో నేరుగా మాట్లాడి ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్యాస్ బుక్ చేసిన తర్వాత కూడా సకాలంలో సిలిండర్లు అందడం లేదని, చాలామంది వినియోగదారులు స్వయంగా ఏజెన్సీకి వచ్చి సిలిండర్లు తీసుకెళ్లాల్సి వస్తోందని పలువురు అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ మేనేజర్ శ్రీనివాసరావును పిలిచి వినియోగదారులకు తప్పనిసరిగా డోర్ డెలివరీ సేవలు అందించాలని స్పష్టం చేశారు. గ్యాస్ కోసం ప్రజలు ఏజెన్సీ వద్దకు రావాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. గ్యాస్ బుక్ చేసిన మూడు రోజుల్లోపు వినియోగదారుల ఇళ్లకు సిలిండర్లు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు రెండు రోజుల్లోనే డెలివరీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. వినియోగదారుల నుంచి ఇకపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని పేర్కొన్నారు. అనంతరం పుల్లలచెర్వు చౌక ధరల దుకాణాలను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్, పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డు కుటుంబ సభ్యుల ఈ-కేవైసీ ప్రక్రియ పురోగతిని ఆరా తీశారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ చేరేందుకు ఈ-కేవైసీ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీల సందర్భంగా స్థానిక అధికారులు, సిబ్బంది, గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవఐక్యవేదిక సభను జయప్రదం చేయండి





**మే 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈనెల 26న జరగబోయే పరిణయ ఫంక్షన్ హాల్ ను దళిత క్రైస్తవ ఐక్య నాయకులుతో కలిసి పర్యటించడం జరిగింది. తదనంతరం కుండా జాన్ వెస్లీ నివాసం వద్ద పత్రికల విలేకరులసమావేశంఏర్పాటుచేసి ముమ్మిడివరపు సుబ్బారావు మాట్లాడుతూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక కార్యక్రమానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, దళాధిపతి విజయ్ కుమార్, పీవీ సునీల్ కుమార్ 26వ తేదీన జగ్గంపేట రానున్నారు. 1950 ఆర్టికల్ సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేయాలని ఈ యొక్క సభ ద్వారా మాల మాదిగలు దళిత క్రైస్తవులు అందరూ ఏకం అవ్వాలని ఒక మతంపేరుచెప్పి....200సంవత్సరాలనుండిగుడిలకుదూరం చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండ జాన్ వెస్లీ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పువలనమాల,మాదిగ,దళితనాయకులుఅందరుఏకమవ్వవలసిన పరిస్థితివచ్చిందని అన్నారు. అలాగే బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు మాదిగ మాల అనే బేధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా దళిత క్రైస్తవులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి మీ విబేధాలుపక్కన పెట్టాలని దళిత క్రైస్తవులు లకు ఎస్సీ హోదా కల్పించాలని లేనిపక్షంలో ఈ రాష్ట్ర ప్రజలంతా వారి వారి మతాల కులాల మధ్య వర్గ విభేదాలను తొలగించాలని రాజ్యాంగం వారికి నచ్చిన మతాన్ని స్వీకరించని అటువంటి రాజ్యాంగాన్ని పక్కదో పట్టిస్తున్న ఈ మత భావద్వేషం గల నాయకులకు బుద్ధి చెప్పే విధంగా దళితులంతా కలిసి రావాలని. ఈ యొక్క దళిత క్రైస్తవ ఐక్యవేదికను జయప్రదం చేయవలసిందిగా మాల మాదిగ దళిత క్రైస్తవులందరినీ కోరుకుంటున్నాను అన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇంచా ర్జ్ సాదే నరేంద్రబాబు మాట్లాడుతూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక సభను దళిత క్రైస్తవులు మాల మాదిగ అందరూ ఏకదాటిపై వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.హాలో క్రైస్తవ చలో జగ్గంపేట ఈ కార్యక్రమంలో జాతీయ ముఖ్య సలహాదారులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జగ్గంపేటనియోజకవర్గందూలపల్లి వెంకటరమణ కాకినాడ జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు అనంతవరపు రాజు మండల నియోజవర్గ డివిజన్ జిల్లాఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు చల్లని మంచినీళ్లు, మజ్జిగ, కూల్ డ్రింక్స్ పంపిణీ చేసిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు

ఎండ తీవ్రత నేపథ్యంలో కూలీలకు నీడ, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించిన మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి మే 14 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం, సింగరంపాలెం గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు లిపోతులమోహనరావు చల్లని మంచినీళ్లు, మజ్జిగ, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో పొలాల్లో, పనుల్లో నిమగ్నమైన ఉపాధి హామీ కూలీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎన్ ఆర్ జి ఎస్ అధికారులకు సూచనలు:**

1. పని ప్రదేశాల్లో కూలీలకు తగిన నీడ కల్పించేందుకు వెంటనే టెంట్లు ఏర్పాటు చేయాలి.
2. తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ఉపశమన సదుపాయాలను అందుబాటులో ఉంచాలి.
3. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పనులను నియంత్రించి కూలీల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

కూలీలతో మాట్లాడిన మోహనరావు, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నిర్జలీకరణం బారిన పడకుండా తగినంత నీరు తాగాలని, తలకు గుడ్డ కట్టుకొని పనిచేయాలని సూచించారు.

కూలీల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ నాగేశ్వరరావు, ఏ సుదర్శన్ రావు, బి చంద్రరావు, ఏ రామకృష్ణ, ఏ బుల్లి దొర, బి చౌదరి, ఎం కొండ, కే రమేష్, ఎం దుర్గారావు స్థానిక నాయకులు, ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో 10 మంది దివ్యాంగులకు హీరో డెస్టిని స్కూటీల పంపిణీ

జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్కూటీల అందజేత

దివ్యాంగుల డ్రైవ్‌ను జెండా ఊపి ప్రారంభం





**కాకినాడ జిల్లాజగ్గంపేట మే 14 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగుల జీవనోపాధికి, స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గురువారం జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన 10 మంది విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం కేటాయించిన 1,20,000 విలువగలహీరో డెస్టిని స్కూటీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్కూటీలను అందజేసి, అనంతరం దివ్యాంగుల డ్రైవ్‌ను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి దివ్యాంగుడిని పేరుపేరున పలకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వారు ప్రస్తుతం ఏయే పనులు చేసుకుంటున్నారో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విని, ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా జ్యోతులనెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధి వంచితుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన కొనియాడారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్కూటీలు దివ్యాంగులకు రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసాన్ని, స్వావలంబనను పెంచుతాయని వారి కాళ్లపై వారు నిలబడలేకపోయినా ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి పొందుతూ జీవిస్తారని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పీలా మహేష్, దాపర్తి సీతారామయ్య, మురా సత్తిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాత్విక్ రామ్



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాచేపల్లి పట్టణానికి చెందిన మా శెట్టి సాత్విక్ రామ్ అధికారికంగా నియమించారని ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఖండే నాగ రాజేష్ తెలిపారు రాయలసీమ టైగర్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ మాజీ మంత్రి టీజీ వెంకటేష్ గారి ఆశీస్సులతో తనకి పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని వర్కింగ్ ప్రెసిడెంట్ సాత్విక్ రామ్ అన్నారు అలాగే సాత్విక్ రామ్ నియామకం పట్ల పలనాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య పెద్దలు హర్షం వ్యక్తం చేశారు

# మంజునాథ శివాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం

ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని దయానంద్ నగర్ లో మంజునాథ శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ను ఫౌండేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. మందిర నిర్మాణానికి ధనవంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నర్మే నవీన్, కోడిగెల మల్లయ్య, సర్వ సమాజ్ మాజీ అధ్యక్షుడు పుప్పాల పోశెట్టి, సభ్యులు పుప్పాల జీవన్, పుప్పాల రాజశేఖర్, పుప్పాల శ్రీనివాస్, గోజురు శ్రీనివాస్, చిట్టి నరేష్, ఫౌండేషన్ సభ్యులు అర్వాల సురేష్, కొండి రామచందర్, సాయి తదితరులు ఉన్నారు.

# అంధకారంలో బిబిపేట ప్రధాన రోడ్డు

దోమకొండ సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రధాన రహదారైన బీబీపేట రోడ్డులో గత మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి కాగానే అంధకారంలో పలు కాలనీలు ఉంటున్నాయని ఈ సమస్యపై లోగడ పాలకవర్గానికి ,అధికారులకు చెప్పిన పరిష్కరించడం లేదని గ్రామానికి చెందిన ఏర్వ వేణుమాధవ్ పంచాయతీ కార్యదర్శి యాదగిరి కి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో దోమల బెడద అధికంగా దోమల నివారణ మందు స్ప్రే చేయాలని కార్యదర్శి కి విన్నవించారు. దోమకాటుతో గ్రామంలోని వృద్ధులు చిన్నారులు ఆసుపత్రిలో పాలవుతున్నారన్నారు. ప్రధాన రహదారులలో లక్షల రూపాయలు ఖర్చుచేసి దోమకొండ గడికోట ట్రస్ట్ , గ్రామపంచాయతీ నిధులతో వీధిలైట్లు ఏర్పాటుచేసిన అంధకారంలో ఉంటుందని పంచాయతీ కార్యదర్శి కి వేణుమాధవ్ విన్నవించారు. గ్రామంలో మురికి కాలువలలో మురికి నీరు ప్రవహించడం లేదని, మురికి నీరు మోరీలలో నిల్వ ఉంటుందని మండల కేంద్రవాసులు జ్వరాల బారిన పడి ఆసుపత్రిల పాలవుతున్నారన్నారు. దోమల పెరుగుదల, వీధి దీపాల ఏర్పాటుపై నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. గ్రామ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గానికి పలుమార్లు విన్నవించిన పరిష్కరించడం లేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు, నిల్వ ఉంటున్న మురికి కాలువలు, దోమల బెడద పై తక్షణ చర్య తీసుకోకుంటే పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపడుతామని వేణుమాధవ్ తెలిపారు.

# నూతన తాసిల్దార్ కు సన్మానం



మహిపాల్ చారి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, డొంకేశ్వర్ మండల తాసిల్దార్ గా బదిలీపై వచ్చిన జీ, ప్రసాద్ ను అఖిల భారతీయ విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ లు అభినందనలు తెలియజేసి గురువారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిస్వార్థంగా పనిచేసే ప్రభుత్వ అధికారులకు తమ వంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పిడుగు పడి మూడు పశువులు మృతి



**జి.మాడుగుల, మే 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సింగర్భ పంచాయితీ కంబాలబయలు గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి పిడుగు పడి మూడు పశువులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కిముడు బొజ్జచారికి చెందిన రెండు ఆవులు, కొమ్మంగి మత్యలింగంకు చెందిన ఒక ఆవు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. వర్షం సమయంలో పశువులు మేత కోసం వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఒక్కసారిగా పిడుగు పడటంతో పశువులు కుప్పకూలిపోయాయని చెప్పారు. దీంతో పశువుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# చింతలూరులో మాజీ ఎమ్మెల్యే పర్వత పర్యటన

వివాహ వేడుకకు హాజరై వధూ వరులను ఆశీర్వదించిన పర్వత





**ప్రత్తిపాడు, మే 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మైలపల్లి సత్యనారాయణ,రత్నం తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని పరిస్థితులపై ఆయన నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైలపల్లి విశ్వాస్ రాజు,విజయ్ కుమారి ఇంటి వద్ద జరుగుతున్న వినయ్ కుమార్,జెస్సి జాయ్ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే పర్వత హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎం విశ్వాస్ రాజు ఇంటి వద్ద నిర్వహించిన శుభ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు గుడాల వెంకటరత్నం,సీఆర్పీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,ఊబ కృపావరం,జి సుందర్రావు,పాస్టర్లు ఎలేషా కాళీ, డి.సాలెంరాజ్,ఎం నాని బాబు,సామ్యూల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అందరూ అప్రమత్తంగా ఉండాలి

గంజాయి, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన.

మారుమూల గ్రామాల్లో పర్యటించిన ఎస్ఐ సాయిరాం పడాల్.



**జి.మాడుగుల, మే 14 (అఖండ భూమి న్యూస్):** మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, గంజాయి నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల ఎస్ఐ సాయిరాం పడాల్ అన్నారు. మండలంలోని కిల్లంకోట పంచాయితీ పరిధిలోని మారుమూల గ్రామాలు గొడ్డలికర్ర, రోలుగుంట, బూరెలపనుకు గ్రామాలను మంగళవారం ఆయన సిబ్బంది, ఏపీఎస్పీ బలగాలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు, జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్ఐ సాయిరాం పడాల్ మాట్లాడుతూ.. మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి రవాణా, వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు నమ్మి వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని తెలిపారు. అలాగే ఐవీఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆకురాజుపల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన ప్రసన్నాంజనేయు స్వామి



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకురాజు పల్లి లో వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు గురువారం కొత్తపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి దిట్టకవి కృష్ణమాచార్యులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం అనంతరం వివిధ రకాల పూలతో వెండి బంగారు ఆభరణాలతో స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాది సంఖ్యలో హాజరయ్యారు అనంతరం దేవస్థానం కమిటీ మరియు కొత్తపాలెం గ్రామస్తులు దాతల సహాయంతో వేలాది మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎన్నో సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొత్తపాలెం గ్రామస్తులు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు కూడా ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు స్వచ్ఛంద సంస్థలు ఉచిత మంచినీటిని కూడా భక్తులకు అందజేశారు అలాగే ఆలయ ప్రాంగణంలో మహిళలు పొంగళ్ళు వండి స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆకు రాజు పల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమగల దేవుడని చరిత్ర ఉంది

# పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ కు ఘన స్వాగతం



**మాచవరం మే 14 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ కు మాచవరం ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాచవరం ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు మరియు మాచవరం మండల బిజెపి అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు నిర్వహించారు హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బిజెపి అధ్యక్షులు శశికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మొదటి శ్రీనివాసరావు ఊటుకూరు సత్యనారాయణ దేవరపల్లి కోటేశ్వరరావు ఇంకా పలువులు బిజెపి నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# బాట తండాలో ఎస్ఐ పల్లెనిద్ర

మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలపై అవగాహన ఉండాలి. ఎస్సై మల్లికార్జున.



**తుగ్గలి మే 14 (అఖండ భూమి న్యూస్):** జొన్నగిరి పరిధిలోని బాటతాండ గ్రామంలో జొన్నగిరి ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మరియు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మానాయక్, రాము నాయక్, పోలీసు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్తులు పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## ఓటర్ వివరాలు మ్యాపింగ్ చేసుకోవాలి

తాసిల్దార్ సత్యనారాయణ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 14 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, ప్రీ ఎస్ ఐ ఆర్-2026 సంవత్సరానికి గాను హోటల్ అందరూ వాలంటరీగా ముందుకు వచ్చి సంబంధిత బి ఎల్ ఓ గారిచే ఓటరు మ్యాపింగ్ చేసుకోవాలని తాసిల్దార్ సత్యనారాయణ చెప్పారు. గురువారం ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా ఐక్యవేదిక లో సర్వసమాజ్ సభ్యులకు, ప్రజలకు తాసిల్దార్ సత్యనారాయణ అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, సభ్యులు పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. ఓటరు మ్యాపింగ్ చేసుకోకపోతే ఓట్లు తీసివేసే అవకాశం ఉందని, ఓటరు మ్యాపింగ్ వచ్చే అధికారులకు పట్టణ ప్రజలు సహకరించాలని తాసిల్దార్ కోరారు. ఈ సదస్సులో ఆర్ ఐ ప్రమోద్, సర్వ సమాజ్ సభ్యులు కర్తన్ దినేష్, దోండి ఈశ్వర్, రవీందర్, దోండి శ్యాం మనోహర్, సర్వ సమాజ్ ప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.

## మచ్చర్ల చెరువులో దొంగలు పడ్డారు

నల్ల మట్టి పేరుతో మొరం తరలింపు..

పట్టించుకోని ఆలూర్ మండల రెవెన్యూ అధికారులు..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 14 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలోని చెరువులో నుంచి మొరం ను అక్రమంగా తరలిస్తున్న మండల రెవెన్యూశాఖ అధికారులు సమాచారం ఉన్న పట్టించుకోవడం లేదు. మచ్చర్ల గ్రామంలోని చెరువులో నుంచి కొన్ని రోజులుగా మొరం మాఫియా అక్రమంగా మొరం తరలిస్తున్నారు. వాస్తవానికి చెరువుల నుంచి మొర్రం తరలించవద్దు. అయితే చెరువులోని నల్ల మట్టిని తీస్తున్నామని చెప్పి అక్రమంగా మొరంను తరలిస్తున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కొందరు భారీ డంపర్లు, టిప్పర్లు, ట్రాక్టర్లతో అక్రమంగా మొరంను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న జిపిఓతో పాటు రెవెన్యూ అధికారులు చెరువు వద్దకు వెళ్లి ఏ మేరకు మొరం త్రవ్వరో పరిశీలించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మచ్చర్ల గ్రామంలోని చెరువును పరిశీలించి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మూడు నెలలు అంధకారంలో బిబిపేట ప్రధాన రోడ్డు

దోమకొండ సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం



**ప్రజావాయిస్ దోమకొండ/ మే 14 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రంలోని ప్రధాన రహదారైన బీబీపేట రోడ్డులో గత మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి కాగానే అంధకారంలో పలు కాలనీలు ఉంటున్నాయని ఈ సమస్యపై లోగడ పాలకవర్గానికి ,అధికారులకు చెప్పిన పరిష్కరించడం లేదని గ్రామానికి చెందిన ఏర్వ వేణుమాధవ్ పంచాయతీ కార్యదర్శి యాదగిరి కి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో దోమల బెడద అధికంగా దోమల నివారణ మందు స్ప్రే చేయాలని కార్యదర్శి కి విన్నవించారు. దోమకాటుతో గ్రామంలోని వృద్ధులు చిన్నారులు ఆసుపత్రిలో పాలవుతున్నారన్నారు. ప్రధాన రహదారులలో లక్షల రూపాయలు ఖర్చుచేసి దోమకొండ గడికోట ట్రస్ట్ , గ్రామపంచాయతీ నిధులతో వీధిలైట్లు ఏర్పాటుచేసిన అంధకారంలో ఉంటుందని పంచాయతీ కార్యదర్శి కి వేణుమాధవ్ విన్నవించారు. గ్రామంలో మురికి కాలువలలో మురికి నీరు ప్రవహించడం లేదని, మురికి నీరు మోరీలలో నిల్వ ఉంటుందని మండల కేంద్రవాసులు జ్వరాల బారిన పడి ఆసుపత్రిల పాలవుతున్నారన్నారు. దోమల పెరుగుదల, వీధి దీపాల ఏర్పాటుపై నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. గ్రామ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గానికి పలుమార్లు విన్నవించిన పరిష్కరించడం లేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు, నిల్వ ఉంటున్న మురికి కాలువలు, దోమల బెడద పై తక్షణ చర్య తీసుకోకుంటే పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపడుతామని వేణుమాధవ్ తెలిపారు.

## భారీ కాన్వాయ్‌తో తాడేపల్లి వెళ్లిన మోపిదేవి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపిలో చేరిక రేపల్లెలో




**ఉత్సాహం చెరుకుపల్లి, మే 14 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి) గురువారం కొత్త ఉత్సాహంతో పరుగులు పెట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సక్రియంగా ఉంటున్న మోపిదేవి శ్రీనివాసరావు, గురువారం నియోజకవర్గంలోని వేలాది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తాడేపల్లి తరలి వెళ్లారు వైఎస్ఆర్సిపిలో అధికారికంగా చేరారు. ఈ చేరిక నియోజకవర్గంలోని రెండు బలమైన వర్గాలు -- బీసీ, ఓబీసీ ఓటర్ల మధ్య తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రేపల్లె నియోజకవర్గంలో బీసీ, ఓబీసీలు బలమైన ఓటరులుగా ఉన్న నేపథ్యంలో, మోపిదేవి శ్రీనివాసరావు చేరిక ర్యాలీ నియోజకవర్గవ్యాప్తంగా గొప్ప ఉత్సాహాన్ని రేకెత్తించింది. మూడు దశాబ్దాల క్రితం అంబటి రాంబాబు తర్వాత, నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవడం జరగనట్టుంది. ఈ నేపథ్యంలో మోపిదేవి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపిలో చేరడం కాపు వర్గంలో మాత్రమే కాకుండా, పార్టీ కార్యకర్తలు, ప్రజలలో నూతన ఉత్తేజాన్ని, ఆశలను నింపింది. ఆయన రాజకీయ అనుభవం, సామాజిక కార్యక్రమాలు నియోజకవర్గ అభివృద్ధికి మైలురాయిగా మారుతాయని కార్యకర్తలు భావిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో 100 టాక్సీలతో ఏర్పాటు చేసిన భారీ కాన్వాయ్‌తో తాడేపల్లి వెళ్లిన ఈ ర్యాలీ మండలంలోని ప్రతి చోటూ చర్చనీయాంశంగా మారింది. కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని, మోపిదేవి శ్రీనివాసరావును ఉత్సాహంగా స్వాగతించారు. ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి పతాకాలు, స్లోగన్‌లు, ఢంకీలతో ఆకట్టుకున్నారు. తాడేపల్లిలో పార్టీ హైకామాండ్‌కు చేరుకుని చేరిక పూర్తి చేసిన ఆయన, "వైఎస్ఆర్సిపి దృష్టి, సామాజిక న్యాయం, ప్రజల అభివృద్ధికి నా అంకితభావం" అని ప్రకటించారు. ఈ చేరిక రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలాలను మరింత పెంచుతుందని, రాబోయే ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. మోపిదేవి శ్రీనివాసరావు గతంలో కాంగ్రెస్‌లో చేసిన సేవలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలలో మంచి గుర్తింపును తెచ్చాయి. ఇప్పుడు వైఎస్ఆర్సిపిలో చేరడంతో పార్టీ ఏకత్వం, బలోపేతం జరుగుతుందని నాయకులు చెబుతున్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సామాజిక వర్గాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో రాణించాలి

ఎస్సై కందుల తిరుపతిరావు,
డాక్టర్. ఇంటూరి శ్రీనివాసరావు.







**చెరుకుపల్లి, మే 14 ( సిహెచ్ రాంబాబు. రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి: అఖండ భూమి న్యూస్ ):** చెరుకుపల్లి ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు మాట్లాడుతూ, విద్యార్థినీలు, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో రాణించడం ద్వారా త్వరితగతిన ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని తెలిపారు. గురువారం గుల్లపల్లిలోని అమీనా కోచింగ్ సెంటర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతిరావు ప్రసంగిస్తూ, జిల్లాస్థాయి జూనియర్ ఫెన్సింగ్ క్రీడల్లో రాణించిన పలువురు విద్యార్థినీలు, విద్యార్థులను అభినందించారు. "చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం నేటి ఆధునిక ప్రపంచంలో అత్యంత అవసరం. పాఠశాల స్థాయిలోనే ఇటువంటి క్రీడల్లో పాల్గొని రాణించడం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరం" అని ఆయన అన్నారు. ఇలాంటి క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలను పెంపొందించి, స్కాలర్‌షిప్‌లు, జాతీయ స్థాయి గుర్తింపు, ఉజ్వల భవిష్యత్ అవకాశాలను అందిస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం గ్రామంలోని యువ క్రీడాకారుల అసాధారణ ప్రదర్శనను ప్రత్యేకంగా గుర్తించింది. జిల్లా ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో వారి తెలివిగా, నిబ్ధతతో ఆకట్టుకున్నారు. ఎస్ఐ తిరుపతిరావు వారిని వ్యక్తిగతంగా సత్కరించి, మరిన్ని విజయాల కోసం ప్రోత్సహించారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అశోక్ బాబు మాట్లాడుతూ, త్వరలో తణుకులో జరిగే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థులు అద్భుతంగా రాణించి, జిల్లాకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. "తగిన శిక్షణ, బృంద సహకారం, మానసిక బలం కలిగి పోటీల్లో విజయం సాధించండి" అని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ నవీన్ కుమార్, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఇంటూరి శ్రీనివాసరావు, కోచ్ నాంచారయ్య, డి. క్రిస్టో ఫర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థినీలు, విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. విద్యలో సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. అమీనా కోచింగ్ సెంటర్ తన కఠిన శిక్షణ కార్యక్రమాలతో ప్రాంతానికి గర్వకారణంగా ఉన్న చాంపియన్‌లను సృజిస్తోంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామివారికి విశేషపూజలు





**శ్రీశైలం మే 14 (అఖండ భూమి న్యూస్):** త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగాసర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 34 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా, న్యూఢిల్లీతో పాటు ఆస్ట్రేలియా నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును **www.srisailadev-asthanam.org** లేదా **aptemples.ap.gov.in** ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును అని ఆలయ ఈవో యం శ్రీనివాసులు తెలిపారు.

# మురుగు కాలువలు లేక నరకయాతన

### గుంటుపల్లి ఎస్సీ కాలనీలో ప్రజల ఆవేదన..







నా పేరు మాల సర్వజమ్మ మాదిగుంటి పల్లె గ్రామం వెల్దుర్తి మండలం మా ఎస్సీ కాలనీ గురించి పట్టించుకునే నాథుడు లేరు పాములు తేలు వస్తున్నాయి చాలా ఇబ్బందులు పడుతున్నాము అదేవిధంగా చెత్తచెదారాలు కూడా మా కాలనీ వైపు వేస్తున్నారు. చిన్నపిల్లలు బయటికి రావాలంటే ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని జీవనం చేస్తున్నాము మా కాలనీలో మురుగ కాలువలు ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండకుండా చేయాలని అధికారులను కోరుతున్నాం.



నా పేరు మాల చెన్నమ్మ గుంటుపల్లి గ్రామం మా ఎస్సీ కాలనీలో గత పది సంవత్సరాల నుండి మురుగు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాము ఇంటి ముందే మురుగునీరు నిల్వ ఉండడంతో విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నాము ప్రభుత్వం స్పందించి మాకు కాలువలు ఏర్పాటు చేయాలి.

**వెల్దుర్తి, మే 14 (అఖండ భూమి) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పరిధిలోని గుంటుపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిన ప్రతిసారి కాలనీలోకి వర్షపు నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు ఇళ్ల ముందే నిలిచిపోతుందని, దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి విషపు జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా నిల్వ నీటి కారణంగా పాములు, తేళ్లు వంటి విషపూరిత పురుగులు కాలనీలో తిరుగాడుతున్నాయని, రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారని వాపోతున్నారు. ఇంటి బయటకు రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ కాలనీలో శాశ్వత మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టి ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంటుపల్లి ఎస్సీ కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించి వారికి ఉపశమనం కల్పించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఫేషియల్ యాప్‌తో ఉపాధి కూలీలకు ఇబ్బందులు





సర్వర్ సమస్యలతో హాజరు నమోదు ఆలస్యం.. కూలీల ఆవేదన





**వెల్దుర్తి, మే 14 (అఖండ భూమి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో తాజాగా ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ యాప్ కారణంగా ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పనులకు వెళ్లిన కూలీలు హాజరు నమోదు సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సర్వర్ సరిగా పని చేయకపోవడం, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, ఫోటో గుర్తింపు ఆలస్యం వంటి కారణాలతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని కూలీలు తెలిపారు. దీంతో పని సమయం వృథా కావడంతో పాటు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని పేర్కొన్నారు. పాత విధానంలో హాజరు నమోదు కొనసాగిస్తే ఇలాంటి ఇబ్బందులు ఉండవని కూలీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొత్త యాప్ కారణంగా వృద్ధులు, మహిళలు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి కూలీల సమస్యలను అధికారులు గుర్తించి వెంటనే సర్వర్ సమస్యలు పరిష్కరించి, హాజరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కూలీలు కోరుతున్నారు.



# సుధీర్ బాబు నమ్మాడు.. ఈగోల వల్లే ఆ సినిమా సరిగ్గా తీయలేకపోయా: హర్షవర్ధన్

నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ తన మామా మశ్చీంద్ర మూవీ పరాజయానికి తన తప్పులే 80 శాతం కారణమని వెల్లడించారు. ఈగో క్లాషెస్, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలపై అవగాహన లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. తన తొలి చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదల కాలేదని, ఈ అనుభవాలు తనకు గుణపాఠాలని తెలిపారు. దర్శకుడు, నటుడు హర్షవర్ధన్ ఓ ఇంటర్వ్యూలో తన ఇటీవల విడుదలైన చిత్రం మామా మశ్చీంద్ర పరాజయం గురించి, అలాగే తనకు దర్శకుడిగా ఎదురైన సవాళ్లు, నేర్చుకున్న గుణపాఠాల గురించి వివరించారు. మామా మశ్చీంద్ర పరాజయానికి సుమారు 80 శాతం తన నిర్ణయాలే కారణమని ఆయన అంగీకరించారు. ఈగోలు, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామా మశ్చీంద్రకు ముందు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే చిత్రానికి తాను దర్శకత్వం వహించినట్లు హర్షవర్ధన్ తెలిపారు. యాంకర్ శ్రీముఖి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రం 2018లోనే పూర్తయినప్పటికీ, నిర్మాతల సమస్యల కారణంగా ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇది తన మొదటి దర్శకత్వ ప్రయత్నం అని, ఈ సినిమా ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని భావించినట్లు పేర్కొన్నారు. సుధీర్ బాబు మొదటి నుంచి తనపై నమ్మకంతో ఉన్నారని, దర్శకుడిగా తనకు అవకాశం ఇవ్వడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మారినప్పుడు, సుధీర్ బాబు శ్రీదేవి సోడా సెంటర్ చిత్రంలో నటిస్తున్న సమయంలో, హర్షవర్ధన్‌తో కలిసి ఒక ఎంటర్‌టైనర్ చేయాలనే ఆలోచనకు వచ్చారని వివరించారు. సుధీర్ బాబుకు కథ నచ్చడంతో, పెద్ద బడ్జెట్ సినిమాకు అవసరమైన బాధ్యతలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం తన తప్పు అని హర్షవర్ధన్ అంగీకరించారు. "ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా కన్విన్స్ చేయాలి, ఎంత ఎఫర్ట్ పెట్టాలి" అనే విషయాలపై తనకు అవగాహన లేకపోవడం వల్ల అనుకున్న విధంగా సినిమాను తీయలేకపోయానని పేర్కొన్నారు. సమస్యలు మొదట్లోనే తనకు తెలిసిపోయినా, ఓవర్‌కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్లడం, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, అజ్ఞానం వంటివి సినిమా పరాజయానికి దారితీశాయని ఆయన అన్నారు. పెద్ద నష్టం రాకముందే చిన్న నష్టంతో గుణపాఠాలు నేర్చుకోవడం మంచిదని, తన విషయంలో అదే జరిగిందని తెలిపారు. "రూ. 100 సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా? రూ. 10,000 కోట్లు సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా?" అనే ఉదాహరణతో చిన్న తప్పిదాల నుంచి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తాను వేగంగా ఆలోచిస్తానని, తన వేగానికి అడ్డుపడితే అనుకున్నది పలచబడిపోతుందని, ఇది తన సమస్య అని హర్షవర్ధన్ పేర్కొన్నారు. నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ, దర్శకుడిగా తన క్రాఫ్ట్‌ను నిరూపించుకోవాలనే తపనతోనే ఈ మార్గంలోకి వచ్చానని, ఈ అనుభవాలు తనకు మరింత పరిపక్వతను నేర్పాయని ముగించారు.

# ఆ సినిమా నాకు చాలా స్పెషల్.. కానీ ఆ పాత్ర అస్సలు నచ్చలేదు.. హీరోయిన్ సంగీత..





దక్షిణాదిలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో సంగీత ఒకరు. తక్కువ సమయంలోనే నటిగా అలరించి మెప్పించింది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సహాయ నటిగా అలరిస్తుంది. సంగీత అంటే ఠక్కున గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. ఈ సినిమాలో అమాయకమైన నటనతో కట్టిపడేసింది. టాలీవుడ్ హీరోయిన్ సంగీత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత ఖడ్గం సినిమా తన కెరీర్‌లో అత్యంత కీలకమైన, మరచిపోలేని అనుభవాలను అందించిన చిత్రంగా పేర్కొన్నారు. ఈ సినిమా తన జీవితానికి, కెరీర్‌కు ఒక మలుపు అని ఆమె అన్నారు. ఖడ్గంలో తనకు ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయని, ఇదొకటి అని చెప్పడం కష్టం కానీ, ఈ సినిమా తన కెరీర్‌నే మార్చివేసిందని వివరించారు. షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుంటూ, అప్పటికి దర్శకుడు వంశీ తప్ప తనకు యూనిట్‌లో ఎవరూ తెలియదని సంగీత తెలిపారు. మేకప్ మ్యాన్ తన ముఖానికి పసుపు రంగు మేకప్‌ను, రోజ్ ఇక్కడ, జుట్టు నిటారుగా, జిడ్డుగా ఉండేలా చేశాడు అని, ఇది పూర్తిగా తప్పుగా ఉందని ఆమె అన్నారు. మేకప్ ఎప్పుడూ నటీనటులకు ప్లస్ అవ్వాలి కానీ, తనకు అది మైనస్ మైనస్ మైనస్ గా అనిపించిందని సంగీత పేర్కొన్నారు. మేకప్ పూర్తయ్యాక, అద్దంలో తనను తాను చూసుకోవడానికి కూడా సిగ్గుపడ్డానని, బయటకు వచ్చి షాట్ ఇవ్వడానికి భయపడి, వంశీని లోపలికి వచ్చి చూడమని కోరానని తెలిపారు. వంశీ వచ్చి, "అరే, బాగుందే. పర్‌ఫెక్ట్, ఫెంటాస్టిక్. అవుట్ ఆఫ్ ద వరల్డ్ యు ఆర్!" అని ప్రశంసించడంతో ఆమె ఆశ్చర్యపోయానని.. ఇది వంశీకి అలవాటైన మాటలని, ఆయన అద్భుతమైన ప్రశంసలతో వెంటనే షూటింగ్ ప్రారంభించమని చెప్పారని సంగీత గుర్తు చేసుకున్నారు. బయటకు వెళ్లిన తర్వాత యూనిట్ సభ్యులు "బాగుంది, బాగుంది" అని అన్నా, అక్కడి జనంలో కొందరు "వంశీకి పిచ్చి పట్టిందా? ఈ అమ్మాయిని వేశారేంటి? రవితేజ పక్కన ఈ అమ్మాయా?" అని గుసగుసలాడటం విన్నానని, ఆ మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని ఆమె చెప్పారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాను థియేటర్‌లో చూడలేదని, చెన్నైలో ఒక ప్రివ్యూ థియేటర్‌లో చూశానని, అప్పుడు కూడా సినిమా ప్రభావం తనకు పూర్తిగా అర్థం కాలేదని తెలిపారు. అయితే, ఖడ్గం విడుదలైన తర్వాత ఇక్కడ వచ్చిన స్పందన చూసి, సినిమా ఎంతటి విజయం సాధించిందో, ఎంతటి ప్రభావం చూపిందో తెలిసిందని సంగీత వివరించారు. అందుకు దర్శకుడు వంశీకి ఎల్లప్పుడూ ధన్యవాదాలు చెబుతానని అన్నారు. ఖడ్గంలో "ఒక్క ఛాన్స్" డైలాగ్ గురించి అడిగినప్పుడు, అది ఏడుస్తూ చెప్పాల్సిన సందర్భం అని, మళ్లీ చెప్పాలంటే కష్టం కానీ, చెప్పడానికి ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. నటిగా తన కెరీర్‌లో క్లాసికల్ డాన్స్‌తో కూడిన సినిమాలో నటించాలనే తన కల ఇంకా ఉందని, తాను ఇంకా నటిస్తున్నానని, జీవితం ఉందని పేర్కొన్నారు. ఈ అబ్బాయి చాలా మంచివాడు సినిమాలో ఒక చిన్న క్లాసికల్ డాన్సర్ పాత్ర చేసినా, అది డాన్స్ బేస్డ్ సినిమా కాదని సంగీత వివరించారు.

# సినిమాలో ఆయన కూడా ఉన్నాడు.. కానీ ఎడిటింగ్‌లో తీసేశాం.. ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విదులైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు. అంతేకాకుండా సినిమాలో ఋఎ గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.

# రాధికకు ఆఫర్స్ రావడం లేదా.? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా.?





నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి ఆడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

# కేకపెట్టించిన కుర్ర భామ.. పూజిత పొన్నాడ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా





కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559